RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 215 పేజీలు - 08 బుధవారం 01 జులై 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక




# పదవి శాశ్వతం కాదు

ఎన్టీఆర్, ఇందిర లాంటి వారే ఓడారు

పదవి శాశ్వతం అని నేను కూడా భావించడం లేదు

ఇచ్చిన హామీ మేరకు మంచి పనులు చేయడమే నా లక్ష్యం

రాష్ట్రాన్ని అప్పుల బారి నుంచి గాడిన పెడుతున్నాం

రైతులను రుణమాఫీ, రైతు భరోసాతో ఆదుకుంటున్నాం

బకాసురుడు కెసిఆర్ చేసిన అప్పులు తీర్చలేక చస్తున్నాం

కెసిఆర్ హయంలో జీతాలు కూడా సక్కగ ఇవ్వలేదు

కన్నకూతరు ఫోన్లు క ఊడా ట్యాప్ చేసిన ఘనుడు

మళ్ళీ వస్తే ఫోన్ ట్యాపింగ్ తప్ప మరేమీ ఉండదు

రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వచ్చే ఛాన్స్ లేదు

### శిల్పకళావేదిక రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 30: పదవి ఎవరికీ శాశ్వతం కాదని, కేవలం ఇచ్చిన మాటే శాశ్వతంగా ఉంటుందని.. నాడు ఇందిరమ్మ, ఎన్టీఆర్ లాంటి మహానాయకులే ఓడిపోయారని సిఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. నాకు కూడా అంతేనని, పదవి శాశ్వతంగా ఉంటుందని నేను కూడా భావించడం లేదన్నారు. అయితే ఉన్నన్ని నాళ్లు మంచి పనులు చేసి, మంచివాడనిపించుకోవడమే ముఖ్యమని అన్నారు. నేను అబద్దాలు చెప్పను, మిగతాది 2లో...

## దేశ నిర్మాణంలో యువతదే కీలక భూమిక

మనం అభివృద్ధి చెందడమే కాదు.. -వెనక ఉన్నవారిని ముందుకు తీసుకెళ్లాలి

గిరిజన వర్సిటీ తొలి స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



తొలి అక్షరం/విశాఖపట్నం,జూన్ 30: దేశ నిర్మాణంలో విద్యావంతులైన యువతదే అత్యంత కీలక భూమిక అని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్పష్టం చేశారు. మంగళవారం విశాఖపట్నంలోని కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం మొదటి స్నాతకోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకకు రాష్ట్రపతి ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థులకు పట్టాలను ప్రదానం చేశారు. మిగతాది 2లో...

## జీతభత్యాల వివరాలు అందించండి..

కేంద్ర శాఖలకు 8వ పే కమిషన్ డెడ్‌లైన్

8వ వేతన సంఘం ప్రక్రియలో కీలక ముందడుగు

ఉద్యోగుల జీతభత్యాల వ్యయ వివరాలను కోరిన కమిషన్

జూన్ 30 లోగా ఆన్‌లైన్‌లోనే డేటా సమర్పించాలని ఆదేశం

గత మూడేళ్ల ఆర్థిక సంవత్సరాల పూర్తి వివరాలు తప్పనిసరి

సిఫార్సుల రూపకల్పనలో ఈ సమాచారం అత్యంత కీలకం

తొలి అక్షరం/ముంబయి,జూన్ 30: కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల వేతన సవరణకు సంబంధించి 8వ వేతన సంఘంతన కార్యకలాపాలను కీలక దశకు చేర్చింది. ఉద్యోగుల జీతాలు, అలవెన్సులపై సిఫార్సులు చేసేందుకు ముందుగా.. ప్రభుత్వం ప్రస్తుతం ఎంత ఖర్చు చేస్తోందో స్పష్టమైన అంచనాకు రావాలని కమిషన్ భావిస్తోంది. ఇందులో భాగంగా అన్ని మిగతాది 2లో...



## మహా సిఎం ఫడ్నవీస్‌తో పవన్ కల్యాణ్ భేటీ

తూర్పు కనుమలలో పులుల సంరక్షణపై చర్చ

రెండు ఆడపులులలను ఇచ్చేందుకు సిఎం అంగీకారం



తొలి అక్షరం/ముంబయి,జూన్ 30: మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్‌తో ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ భేటీ అయ్యారు. ఇరు రాష్ట్రాల మధ్య పరస్పర ప్రయోజనాలకు సంబంధించిన ముఖ్యమైన అంశాలపై నేతలు చర్చించారు. ముంబయిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో ఈ భేటీ జరిగింది. తూర్పు కనుమల్లో పులుల సంరక్షణ, మహారాష్ట్ర నుంచి రాష్ట్రానికి రెండు ఆడ పులులు ఇచ్చే అంశాలపై చర్చలు సాగాయి. ఉమ్మడి ప్రయోజనాలకు మిగతాది 2లో...

## తెలంగాణలో సర్వర్లు డౌన్!

భూముల రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి..

స్తంభించిన స్లాట్ బుకింగ్, చలాన్, ఈ-కేవైసీ సేవలు

కార్యాలయాల వద్ద ప్రజలు పడిగాపులు

మూడు నెలల్లో ఇది నాలుగోసారి

సర్వర్ల పునరుద్ధరణకు సాంకేతిక బృందం కసరత్తు


తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 30: తెలంగాణ వ్యాప్తంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ సేవలు స్తంభించిపోయాయి. సాంకేతిక లోపాలతో ప్రధాన సర్వర్లు గత మిగతాది 2లో...




## సిఎం రేవంత్‌తో సునీల్ మిట్టల్ భేటీ

సమగ్ర డేటా సెంటర్ ఏర్పాటు చేయాలని సూచన

తొలి అక్షరం/హైదరాబాద్, 30: ఎంసీఆర్ హెచ్ ఆర్డీ బోధీ పెవిలియన్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రముఖ పారిశ్రామిక వేత్త, భారతీ ఎంటర్‌ప్రైజెస్ ఛైర్మన్ సునీల్ భారతి మిట్టల్ మర్యాద పూర్వకంగా కలిసారు. సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామక్రిష్ణారావు పాల్గొన్నారు. తెలంగాణ ప్రభుత్వ విద్యలో తీసుకు వస్తున్న సంస్కరణలను మిట్టల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మిగతాది 2లో...



## దిల్లీ కాంగ్రెస్‌కు ఏటీఎంగా తెలంగాణ

బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ విమర్శ



తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 30: కాంగ్రెస్ దిల్లీ దర్బార్‌కు తెలంగాణను ఏటీఎంగా మార్చారని భాజపా జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ విమర్శించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అధ్యక్షతన మల్కాజిగిరిలోని ఔషాపూర్ రాక్ ఎంక్లేవ్‌లో జరిగిన భాజపా రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో నితిన్ నబీన్ మాట్లాడారు. మోదీ నేతృత్వంలో భాజపా వెంట నడిచేందుకు తెలంగాణ ప్రజలు సిద్ధంగా ఉన్నారు. భాజపాను గెలిపించిన రాష్ట్రాల్లో ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నాం. దేశంలో 12 ఏళ్లలో చాలా పరివర్తన వచ్చింది. మిగతాది 2లో...

# ప్రపంచ ఏరోస్పేస్ రాజధానిగా తెలంగాణ

హైదరాబాద్ నుంచే ప్రపంచ విమానయాన భవిష్యత్‌కు దిశానిర్దేశం

గ్లోబల్ ఏరోస్పేస్ దిగ్గజాలకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆహ్వానం

వరంగల్, ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుల పనులు త్వరలో ప్రారంభం...

కొత్తగూడెం విమానాశ్రయానికి త్వరలో గ్రీన్ సిగ్నల్

అత్యాధునిక యుద్ధ విమానాల్లో 'మేడ్ ఇన్ తెలంగాణ'

మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి

తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 30 : ప్రపంచ ఏరోస్పేస్ పరిశ్రమకు తెలంగాణ కొత్త కేంద్రంగా అవతరిస్తోందని, ఇకపై అత్యాధునిక విమానాలు, యుద్ధ విమానాలు, హెలికాప్టర్లు, రక్షణ వ్యవస్థల తయారీలో హైదరాబాద్ ప్రపంచ పటంలో అగ్రస్థానంలో నిలవబోతోందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్‌లో జరిగిన ఏరోమార్ట్ హైదరాబాద్-2026 అంతర్జాతీయ ఏరోస్పేస్ / డిఫెన్స్ బిజినెస్ కన్వెన్షన్ ప్రారంభోత్సవంలో మంత్రి మాట్లాడుతూ, 'ప్రపంచ ఏరోస్పేస్ రంగం ఇప్పుడు తెలంగాణ వైపు చూస్తోంది. పెట్టుబడులు, పరిశ్రమలు, అత్యాధునిక సాంకేతికతకు తెలంగాణెళి కొత్త మిగతాది 2లో...



# ప్రపంచ ఏరోస్పేస్ రాజధానిగా తెలంగాణ

(మొదటి పేజి తరువాయి)

చిరునామా' అని స్పష్టం చేశారు. భారత వైమానిక దళంలో ఫైటర్ పైలట్‌గా పనిచేసిన అనుభవాన్ని గుర్తు చేసుకుంటూ, సూపర్‌సోనిక్ యుద్ధ విమానాలను నడిపిన వ్యక్తిగా ఏరోస్పేస్ రంగంలో నాణ్యత, ఖచ్చితత్వం ఎంత కీలకమో తనకు ప్రత్యక్ష అనుభవం ఉందన్నారు.

'ఒక్క చిన్న విడిభాగం లోపం కూడా మిషన్ విజయాన్ని ప్రభావితం చేస్తుంది. అలాంటి అత్యున్నత ప్రమాణాలను తెలంగాణ పరిశ్రమలు నేడు విజయవంతంగా అందిస్తున్నాయి' అని చెప్పారు. అమెరికా అధ్యక్షుడి హెలికాప్టర్‌కు అవసరమైన క్యాబిన్లు, అపాచీ యుద్ధ హెలికాప్టర్ల నిర్మాణ భాగాలు, ఎఫ్?16 యుద్ధ విమానాల రెక్కలు, ప్రపంచ ప్రఖ్యాత ఏరో ఇంజిన్ విడిభాగాలు, ఎంఆర్ఓ వ్యవస్థలు నేడు తెలంగాణలోనే తయారవుతున్నాయని మంత్రి తెలిపారు. 'మేడ్ ఇన్ తెలంగాణ' అనే ముద్ర ఇప్పుడు ప్రపంచ ఆకాశంలో గర్వంగా ఎగురుతోంది' అని పేర్కొన్నారు. స్పెయిన్, కెనడాలకు చెందిన అంతర్జాతీయ దిగ్గజాలు తెలంగాణలో



పెట్టుబడులు పెట్టడం రాష్ట్ర పారిశ్రామిక విశ్వసనీయతకు నిదర్శనమన్నారు.

ఫ్రాన్స్, ఇటలీ సహా 25కిపైగా దేశాల కంపెనీలు ఏరోమార్ట్‌లో పాల్గొనడం తెలంగాణ అంతర్జాతీయ ప్రాధాన్యతను మరింత పెంచిందని తెలిపారు. తెలంగాణలో ఇప్పటికే 1,500కు పైగా ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాలకు సేవలందిస్తున్న ఎంఎస్ఎంఈలు పనిచేస్తున్నాయని, పరిశ్రమలకు అవసరమైన అత్యాధునిక పారిశ్రామిక పార్కులు, ప్రత్యేక ఆర్థిక మండలాలు, ప్లగ్-అండ్-ప్లే మౌలిక సదుపాయాలు రాష్ట్రాన్ని దేశంలోనే అత్యంత ఆకర్షణీయ పెట్టుబడి గమ్యస్థానంగా మార్చాయని చెప్పారు. డీఆర్‌డీఓ, రక్షణ రంగ ప్రభుత్వ సంస్థలు, పరిశోధనా కేంద్రాలు, ప్రైవేట్ పరిశ్రమలు ఒకే నగరంలో ఉండటం హైదరాబాద్‌కు ప్రపంచ స్థాయి పోటీ సామర్థ్యాన్ని కల్పించిందన్నారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, ఆధునిక సాంకేతిక కేంద్రాలుగా మారుతున్న ఐటీఐలు ప్రపంచ స్థాయి ఏరోస్పేస్ పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యంతో కూడిన యువతను తీర్చిదిద్దుతున్నాయని తెలిపారు. తెలంగాణ ఏరోస్పేస్, డిఫెన్స్ రంగం గత కొన్నేళ్లుగా దాదాపు 30 శాతం వార్షిక వృద్ధిని నమోదు చేయగా, గత ఏడాది ఎగుమతులు 103 శాతం పెరిగి, రాష్ట్రానికి ఎన్నో దశాబ్దాలుగా అగ్రగామిగా ఉన్న ఔషధ రంగాన్నే అధిగమించడం తెలంగాణ పారిశ్రామిక చరిత్రలో ఒక స్వర్ణ అధ్యాయమని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విమానయాన రంగ విస్తరణకు చారిత్రక నిర్ణయాలు తీసుకుందని మంత్రి వెల్లడించారు.

# దేశ నిర్మాణంలో యువతదే కీలక భూమిక

(మొదటి పేజి తరువాయి)

ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మాట్లాడుతూ.. 'నేను కూడా ఒక మారుమూల గ్రామం నుంచి వచ్చిన మొదటి గ్రాడ్యుయేట్‌ను. ఈరోజు ఇంతమంది యువతీయువకులకు పట్టాలు అందించడం నాకు ఎంతో సంతోషాన్నిస్తోందని భావోద్వేగంగా పేర్కొన్నారు. ఉన్నత శిఖరాలను అధిరోహించే క్రమంలో సమాజంలో ఇంకా వెనుకబడి ఉన్న అట్టడుగు వర్గాలను మరవకూడదని ఆమె విద్యార్థులకు హితవు పలికారు. 'మీరు జీవితంలో ముందుకు వెళ్లడమే కాదు.. ఒక్కసారి వెనక్కి తిరిగి చూస్తే అభివృద్ధి కోసం ఎదురుచూస్తున్న ఎందరో పేదలు, అట్టడుగు వర్గాల వారు కనిపిస్తారు. వారిని ప్రోత్సహించడంలో మీ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. 'వికసిత్ భారత్' లక్ష్య



సాధన దిశగా యువత పాత్ర ఎంతో కీలకమని, దేశ మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం లాంటి మహానుభావుల జీవితాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని ద్రౌపది ముర్ము ఆకాంక్షించారు. ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే అసలైన విద్య అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం మొదటి స్నాతకోత్సవ కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. నాణ్యమైన విద్య సమాజంలోని ప్రతి వర్గానికి చేరాలని ఆకాంక్షించారు. అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందితేనే వికసిత్ భారత్ కల సాకారం అవుతుందన్నారు. స్వయంకృషితో రాష్ట్రపతిగా ఎదిగిన వ్యక్తి ద్రౌపది ముర్ము అని కొనియాడారు. విద్యార్థులను భవిష్యత్తు నాయకులుగా తీర్చిదిద్దుతామని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా13 మందికి రాష్ట్రపతి బంగారు పతకాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ అబ్దుల్ నజీర్, కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్, మంత్రి సంధ్యారాణి, ట్రైబల్ యూనివర్సిటీ ఛాన్సలర్, వీసీ పాల్గొన్నారు.

# జీతభత్యాల వివరాలు అందించండి..

(మొదటి పేజి తరువాయి)

ఉద్యోగుల జీతభత్యాలకు సంబంధించిన పూర్తి వివరాలను కమిషన్ ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆన్‌లైన్ డేటా పోర్టల్‌లో సమర్పించాలని ఆదేశాలు జారీ అయ్యాయి.

ఈ సమాచారాన్ని అప్‌లోడ్ చేయడానికి జూన్ 30 తుది గడువుగా నిర్ణయించినట్లు 8వ పే కమిషన్ అప్‌డేట్స్‌ను పంచుకునే ఒక పోర్టల్ పేర్కొంది. ఈ ప్రక్రియలో వందలాది ప్రభుత్వ కార్యాలయాలు, భారీ ఆర్థిక డేటా ఇమిడి ఉన్నందున, అన్ని సంస్థలు గడువులోగా ఈ పని పూర్తి చేస్తాయా? లేదా? కమిషన్ మరింత సమయం ఇస్తుందా అనేది వేచి సమాచారమంతా తప్పనిసరిగా తమ అధికారిక ఆన్‌లైన్ డేటా పోర్టల్ ద్వారానే సమర్పించాలని కమిషన్ స్పష్టం చేసింది. ఆఫ్‌లైన్ పద్ధతిలో ఎలాంటి వివరాలను స్వీకరించబోమని స్పష్టం చేసింది. అంటే.. మంత్రిత్వ శాఖలు భౌతిక ఫైళ్లు, ఎక్సెల్ షీట్లు, ప్రింటెడ్ డాక్యుమెంట్లు లేదా ఈ-మెయిల్ ద్వారా సమాచారాన్ని పంపడానికి వీల్లేదు. కేవలం ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేసిన డేటాను మాత్రమే పరిగణనలోకి తీసుకుంటారు. సిఫార్సుల రూపకల్పన కోసం ఒకే డిజిటల్ డేటాబేస్‌ను రూపొందించాలనే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నారు.

నివేదికల ప్రకారం.. గత మూడు పూర్తి ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన వ్యయ వివరాలను అందించాలని కమిషన్ కోరింది. 2022-23, 2023-24, 2024-25 ఆర్థిక సంవత్సరాలలో ఉద్యోగుల జీతభత్యాలపై అయిన ఖర్చు వివరాలు సమర్పించాల్సి ఉంటుంది. పే మ్యాట్రిక్స్ లెవల్ 1 నుంచి లెవల్ 18 వరకు అన్ని స్థాయిలలో జీతాలు, వివిధ రకాల అలవెన్సులపై ఎంత ఖర్చు చేశారో విడివిడిగా చూపించాలి.

కేవలం మూల వేతనం ( మాత్రమే కాకుండా ప్రతి అంశానికి సంబంధించిన పూర్తి వ్యయ వివరాలను కమిషన్ కోరింది. ఇందులో బేసిక్ పే, మిలిటరీ సర్వీస్ పే, కరవు భత్యం (డీఏ), ఇంటి అద్దె భత్యం (హెచ్‌ఆర్ఏ), రవాణా భత్యం (టీపీటీఏ), రిస్క్ అండ్ హార్డ్‌షిప్ అలవెన్స్, రైల్వే ఉద్యోగులకు రన్నింగ్ స్టాఫ్ అలవెన్సులు, నాన్-ప్రాక్టీసింగ్ అలవెన్స్ (ఎన్‌పీఏ) వంటి అన్ని వివరాలు ఉండాలి. వీటికి తోడు ఉద్యోగులకు చెల్లించే ఇతర అలవెన్సుల వివరాలను కూడా పొందుపరచాలి. ప్రతి ఆర్థిక సంవత్సరంలో అలవెన్సులపై అయిన మొత్తం ఖర్చును కూడా నివేదించాల్సి ఉంటుంది.

వేతన సంఘం తన సిఫార్సుల రూపకల్పనకు ముందు చేపట్టే అతి ముఖ్యమైన చర్యలలో ఈ డేటా సేకరణ ఒకటి. ప్రస్తుతం వివిధ పే లెవల్స్‌లో జీతభత్యాలపై ప్రభుత్వం ఎంత ఖర్చు చేస్తుందో అధ్యయనం చేయడం ద్వారా, భవిష్యత్తులో చేసే సవరణల వల్ల ప్రభుత్వ ఖజానాపై పడే ఆర్థిక ప్రభావాన్ని కమిషన్ కచ్చితంగా అంచనా వేయగలదు. సవరించిన పే స్కేల్స్, అలవెన్సులు, ప్రభుత్వ మొత్తం వ్యయం, దీర్ఘకాలిక ఆర్థిక స్థిరత్వం వంటి అంశాలపై పటిష్టమైన సిఫార్సులు చేయడానికి ఈ సమాచారం దోహదపడుతుంది. ఈ డేటా సేకరణ పూర్తయ్యాక, కమిషన్ గణాంకాలను విశ్లేషించి, నివేదిక రూపకల్పనలో తదుపరి దశకు వెళ్లే అవకాశం ఉంది.

# ఢిల్లీ కాంగ్రెస్ కు ఏటీఎంగా తెలంగాణ

(మొదటి పేజి తరువాయి)



కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి. పశ్చిమబెంగాల్‌లో ఎలా గెలిచారని చాలా మంది నన్ను అడుగుతున్నారు. భాజపా కార్యకర్తల కష్టాలతో పశ్చిమబెంగాల్‌లో గెలిచామని చెప్పాను. అక్కడ పార్టీ కార్యకర్తలను చాలా ఇబ్బందులకు గురిచేశారు. అయినా, లెక్కచేయకుండా భాజపాని గెలిపించాలనే ఆలోచనతో వారు పనిచేశారు. సర్‌పై ప్రజలకు భాజపా కార్యకర్తలు అవగాహన కల్పించాలి. తెలంగాణలో సర్‌పై ప్రజలు సంతోషంగా ఉన్నారు. తెలంగాణలో ఆర్‌ఆర్ ట్యాక్స్ విధిస్తున్నారు. ఇక్కడి నుంచి దిల్లీకి డబ్బులు వెళ్తున్నాయి. దిల్లీ దర్బార్‌కు తెలంగాణ ఏటీఎంగా మార్చారు. తెలంగాణలో కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు ఇచ్చింది.. కానీ, ఒక్కటికూడా పూర్తి చేయలేదు. కాంగ్రెస్.. అవినీతి, నేరాల తరహా పాలన చేస్తున్నారు. కాంగ్రెస్, ఎంఐఎం, బీఆర్ఎస్ కలిసే ఉన్నాయి. రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాలకు ఇంకా అన్యాయం జరుగుతూనే ఉందని నితిన్ నబీన్ ఆరోపించారు. కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులు సమావేశంలో పాల్గొన్నారు.

# సిఎం రేవంత్‌తో సునీల్ మిట్టల్ భేటీ

(మొదటి పేజి తరువాయి)

వివరించారు. ప్రభుత్వ పాఠశాలను పూర్తి గా ప్రక్షాళన చేస్తున్నట్లు వివరించారు. నిరుద్యోగుల్లో నైపుణ్యాలను పెంపొందించడానికి స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఐటీఐలను ఏటీసీ లుగా మారుస్తున్నామని తెలిపారు. పాలిటెక్నిక్ కళాశాలను అభివృద్ధి చేస్తున్నాం.. చందన్‌వెల్లి డేటా సెంటర్ ప్రాజెక్టును వీలైనంత త్వరగా ప్రారంభించాలని సూచించారు. తెలంగాణలో మరింత పెద్ద సమగ్ర డేటా సెంటర్ మరియు ఎఐ మౌలిక సదుపాయాల క్యాంపస్‌ను ఏర్పాటు చేసే అవకాశాన్ని పరిశీలించాలని సూచన చేశారు. హైదరాబాద్‌లో ఎయిర్‌టెల్ డిజిటల్, క్లౌడ్, సైబర్ సెక్యూరిటీ , ఎఐకార్యకలాపాలపైన దృష్టి పెట్టాలన్నారు. భవిష్యత్ పెట్టుబడి అవకాశాలు, సమస్యలను పరిష్కరించడం కోసం తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పనిచేసేలా ఒక సీనియర్ ఎగ్జిక్యూటివ్‌ను నామినేట్ చేసి సమన్వయం చేసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. భారతీ ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ పాఠశాలలు, ఏటీసీల్లో చదువుకునే విద్యార్థులకు స్కాలర్ షిప్ లు అందజేస్తామని సునీల్ మిట్టల్ తెలిపారు. ఎయిర్ టెల్ కు రెండో హెడ్ క్వార్టర్ లా హైదరాబాద్ ను చూస్తున్నామని మిట్టల్ అన్నారు. డేటా సెంటర్ల కెపాసిటీని మరింత పెంచడానికి ముందుకు వస్తామని హామీ ఇచ్చారు. ఫైబర్ కనెక్టివిటీ మరింత పెంచడంపైన ఆసక్తి చూపించిన సునీల్ మిట్టల్.

# మహా సిఎం ఫడ్నవీస్‌తో పవన్ కల్యాణ్ భేటీ

(మొదటి పేజి తరువాయి)

సంబంధించి భవిష్యత్తులో మరింత సహకరించుకోవాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పు కనుమల ప్రాంతంలో ఆడ పులుల సంఖ్య గణనీయంగా తగ్గడంతో జన్యుపరమైన సమస్యలు తలెత్తాయన్నారు. ఈ క్రమంలో పులుల సంఖ్య పునరుద్ధరణకు మహారాష్ట్ర ప్రభుత్వ సహకారం తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు రెండు ఆడ పులులు ఇచ్చేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం అంగీకరించిందని.. ఈ సహకారానికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. తూర్పు కనుమలలో పులుల సంరక్షణ చరిత్రలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచిపోతుందన్నారు. ఏపీలోని తూర్పు కనుమల ప్రాంతంలో ఆడపులుల సంఖ్య గణనీయంగా తగ్గడంతో జన్యుపరమైన సమస్యలు వచ్చాయని వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో పులుల సంఖ్య పునరుద్ధరణకు మహారాష్ట్ర ప్రభుత్వం నుంచి సహకారం తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు రెండు ఆడపులులను ఇచ్చేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం అంగీకరించిందని తెలిపారు.

# తెలంగాణలో సర్వర్లు డౌన్!

(మొదటి పేజి తరువాయి)

రెండు రోజులుగా పనిచేయడంలేదని తెలుస్తోంది. భూములు, ఇళ్లు, ఇతర ఆస్తుల రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి. దీంతో రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో రిజిస్ట్రేషన్ కార్యాలయాల వద్ద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.సర్వర్లు పనిచేయకపోవడంతో కొత్త స్లాట్ బుకింగ్‌లు, చలాన్ చెల్లింపులు, ఈ-కేవైసీ వంటి ఆన్‌లైన్ సేవలు పూర్తిగా నిలిచిపోయాయి. ముందుగానే ముహూర్తాలు చూసుకుని స్లాట్‌లు బుక్ చేసుకున్న క్రయ, విక్రయదారులు సాక్షులతో కలిసి కార్యాలయాలకు చేరుకున్నా, గంటల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది.గత మూడు నెలల్లో సాంకేతిక సమస్యల కారణంగా రిజిస్ట్రేషన్ సేవలు నిలిచిపోవడం ఇది నాలుగోసారి కావడం గమనార్హం. తరచూ ఇలాంటి సమస్యలు తలెత్తుతున్నా శాశ్వత పరిష్కారం కనిపించడం లేదని ప్రజలు, డాక్యుమెంట్ రైటర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.సాంకేతిక లోపం ఎక్కడ తలెత్తిందనే విషయంపై క్షేత్రస్థాయి అధికారులకు కూడా సమాచారం లేదు. వారు ప్రజలకు సరైన సమాధానం ఇవ్వలేకపోతున్నారు. దీంతో కార్యాలయాల వద్ద గందరగోళం నెలకొంది. సాఫ్ట్‌వేర్‌లో ఏర్పడిన సమస్యను గుర్తించి సర్వర్లను పునరుద్ధరించేందుకు రాష్ట్ర స్థాయి సాంకేతిక బృందం చర్యలు చేపట్టిందని ఉన్నతాధికారులు తెలిపారు. సేవలు ఎప్పటికి పూర్తిస్థాయిలో పునరుద్ధరిస్తారనే విషయంపై మాత్రం ఇంకా అధికారిక ప్రకటన వెలువడలేదు.

# పదవి శాశ్వతం కాదు

(మొదటి పేజి తరువాయి)

చెప్పింది చేసి తీరుతా. ప్రజలకు నచ్చకపోయినా ఉన్నది ఉన్నట్లే చెప్తాను అని స్పష్టం చేశారు. ఈ ప్రభుత్వం ప్రజలది, రైతులది, ఆడబిడ్డలది అని భరోసా ఇచ్చారు. కేసీఆర్ లాంటి తప్పుడు పనులు తాను ఎప్పటికీ చేయనని చెప్తూ.. ఆ పశుపతిని (కేసీఆర్‌ను) నీ ఫార్మ్‌హౌస్‌లోనే బంధించాను, ఇక బయటకు రానిచ్చే ప్రసక్తే లేదు' అని సీఎం రేవంత్ రెడ్డి తేల్చిచెప్పారు. శిల్పకళావేదిక వేదికగా జరిగిన రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విపక్షాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గత పాలకుల తీరును ఎండగడుతూ పదునైన వ్యాఖ్యలు చేశారు. ప్రజలు బకాసురుడిని తీసుకెళ్లి ఫార్మ్‌హౌస్‌లో కూర్చోబెట్టారని కేసీఆర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఆయన అన్నీ మీకే చేశాడని, మళ్లీ అధికారంలోకి రావాలని అంటున్నాడు. అసలు మనకేం చేశాడు? మళ్లీ ఎందుకు వస్తాడు అని సీఎం ప్రశ్నించారు. గత పదేళ్లలో అగ్రికల్చర్, హార్టికల్చర్‌లను పూర్తిగా పక్కనపెట్టేసి, రాష్ట్రంలో 'డ్రింకింగ్ కల్చర్' తీసుకువచ్చారని మండిపడ్డారు. బకాసు9రుడు చేసిన అప్పులను మేము తీరుస్తున్నామని అన్నారు. మళ్లోసారి కేసీఆర్ వస్తే భార్యాభర్తల మాటలను వినడం తప్ప చేసేదేమీ లేదన్నారు. కన్న బిడ్డ కవిత, అల్లుడు మాట్లాడుకున్న మాటలు విన్నారని ఫోన్ ట్యాపింగ్‌పై రేవంత్ ఘాటు విమర్శలు చేశారు. 30 నెలల్లో రైతు సంక్షేమం కోసం అనేక పనులు చేశామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు.



19 మంది ముఖ్యమంత్రులు రాష్ట్రానికి రూ.69 వేల కోట్లు అప్పు చేశారని, 2014 నాడు రాష్ట్రం ఏర్పడినప్పుడు రాష్ట్రానికి రూ.69 వేల కోట్లే అప్పు ఉందని సీఎం గుర్తుచేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రూ.8 లక్షల 11 వేల కోట్ల అప్పు అయిందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. కేవలం కల్వకుంట్ల కుటుంబం ఏడు లక్షల కోట్లకు పైగా అప్పు చేసిందని సీఎం చెప్పారు. రాష్ట్రం ఏర్పడిన టైంలో మిగులు బడ్జెట్ ఉండేదని, రాష్ట్రం కోలుకోకుండా కేసీఆర్ అప్పులు చేశారని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. అప్పులు కాదు.. అందిన కాడ చేబదులు కేసీఆర్ తీసుకొచ్చారని.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే నాటికి ఉద్యోగులకు జీతాలు వాయిదాల్లో ఇచ్చారని బీఆర్ఎస్ పాలనను సీఎం రేవంత్ దుయ్యబట్టారు. ధనిక రాష్ట్రంలో జీతాలు ఇవ్వలేని స్థితికి కేసీఆర్ తీసుకెళ్లారని సీఎం రేవంత్ విమర్శించారు. కాంట్రాక్టర్లు, సర్పంచులకు బకాయిలను కేసీఆర్ ఇవ్వలేదని, కేసీఆర్ సర్కార్ వల్లే మాజీ సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్నారని సీఎం ఆరోపించారు. బకాయిలు బకాసురుడు పెడితే.. కట్టే పాపం తనపై పడిందని సీఎం రేవంత్ చెప్పుకొచ్చారు. స్కూల్లోని పిల్లలకు మిడ్ డే మీల్స్ పెట్టేవాళ్లకు బకాయిలు పెట్టారని.. బీఆర్ఎస్ సర్కార్ అప్పులే కాదు.. తప్పులు కూడా చేసిందని సీఎం విమర్శించారు. దేశంలో ఎక్కడికి పోయినా ఇజ్జత్ పోయేలా కేసీఆర్ చేశారని, చంద్రశేఖర్ దెబ్బకు రాష్ట్రంలోని ప్రజలంతా బికారులయ్యామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. తవ్వుతున్న కొద్దీ.. గుట్టల కొద్దీ అప్పులు బయటపడ్డాయని.. బీఆర్ఎస్ హయాంలో కట్టిన కాళేశ్వరం కూలేశ్వరం అయిందని సీఎం రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. ఇదే వేదికపై నుంచి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై, ప్రధాని మోదీపై కూడా రేవంత్ రెడ్డి విమర్శనాస్త్రాలు సంధించారు. దేశంలో రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తానని చెప్పిన మోదీ, ఆ ఉద్యోగాలు ఎవరికిచ్చారని నిలదీశారు. ఇక్కడ ఇద్దరికే ఉద్యోగాలు వచ్చాయని, వారు కిషన్ రెడ్డి, బండి సంజయ్ అని ఎద్దేవా చేశారు. 'అక్కడ పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీ కాబట్టి మీ పప్పులు ఉడికాయి. బెంగాల్‌లో గెలవడానికి మీకు 15 ఏళ్లు పట్టింది. కానీ ఇక్కడికి మీరా వచ్చేది? ఇక్కడ మావాళ్లు ఉన్నారు, దంచి కొడతారు' అంటూ తెలంగాణలో బీజేపీ ఆటలు సాగవని హెచ్చరించారు. బీఆర్ఎస్ నేతలు ప్రభుత్వంపై చేస్తున్న వ్యాఖ్యలకు రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. 'దిగిపోవడానికి ఇది నీ అయ్యా జాగీరా? మేము మీకేం బానిసలం కాదు' అని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాడు రైతులను వరి వేసుకుంటే ఉరే అన్న కేసీఆర్, ఆయన మాత్రం ఫార్మ్‌హౌస్‌లో వడ్లు పండించి ఏకంగా 4200 క్వింటాళ్లు అమ్ముకున్నాడని ఆరోపించారు. రూ.లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం కూలినా.. ఇవాళ వరిసాగులో తెలంగాణ నంబర్ వన్‌గా నిలిచిందన్నారు. బోరు కింద పంటలు పండినా కాళేశ్వరం మహిమ అంటూ ప్రజలను మోసం చేశారని చెప్పారు. కేసీఆర్ ఒక్కసారైనా రైతు రుణమాఫీని పూర్తి చేశారా? దళితులకు మూడెకరాల భూమి ఇచ్చారా? ప్రజలకు ఏం చేశారని కేసీఆర్ మళ్లీ రావాలని అనుకుంటారు? పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, ఇంటికో ఉద్యోగం ఇచ్చారా? ఊరూరికి బెల్ట్ షాప్ తెచ్చి తాగుడు కల్చర్ నేర్పించారు. కేసీఆర్ మళ్లీ అధికారంలోకి వస్తే చేసేదేమీ ఉండదు. వరి వేస్తే ఉరే అని బెదిరించి రైతుల పంటను కొనలేదు. పేదల ఖాతాల్లో రూ.15లక్షలు వేస్తామని మోదీ అన్నారు.. వేశారా?ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఆయన చెప్పారు.. ఇచ్చారా? అని ప్రశ్నించారు. నష్టాల్లో ఉన్న ఆర్టీసీని లాభాల్లోకి తీసుకొచ్చాం. మహిళలకు ఉచిత



ప్రయాణం ఇస్తున్నామని ఆటో డ్రైవర్లను రెచ్చగొట్టారు. మహిళలతో ఆర్టీసీ బస్సులు కొనుగోలు చేయించి యజమానులుగా చేశాం. రెండేళ్లలోనే 70 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం అన్నారు. ఎల్‌నినో ప్రభావం వల్ల ఈసారి తక్కువ వర్షాలు పడ్డాయి. రైతుల వరిసాగు తగ్గించి మెట్ట పంటలు వేసుకోవాలి. వ్యవసాయం అంటే దండగ కాదు.. పండగ అనుకునేలా చేస్తున్నాం. 9 రోజుల్లో రైతుల ఖాతాల్లో రూ.9వేల కోట్లు వేస్తాం. ఒక్కో సమస్యను చక్కబెట్టుకుంటూ సంక్షేమం కొనసాగిస్తున్నాం. సాగు పనులు మొదలయ్యే నాటికే రైతుభరోసా అందిస్తున్నాం. 2023లో సీఎస్ వంటి ఐఏఎస్ అధికారులకే 1న జీతాలు ఇవ్వలేని పరిస్థితి. కొన్నేళ్లుగా వాయిదాల పద్ధతిలో వస్తున్నాయని అధికారులు చెప్పారు. బడి పిల్లల తిండి బిల్లులు కూడా రూ.వేల కోట్ల బకాయిలు పెట్టారు. సర్పంచ్‌ల బిల్లులు రూ.వేలకోట్లు పెండింగ్ పెడితే.. వారు ఇప్పుడు ధర్నాలు చేశారు. బిల్లులు పెండింగ్ పెట్టింది కేసీఆర్.. ఆ బద్నాం మోసింది నేను. కేసీఆర్ చేసిన అప్పులతో దిల్లీలో కూడా పరువు పోయే పరిస్థితి వచ్చింది' అని రేవంత్ అన్నారు.

# లయన్స్ 320 ఎఫ్ డిస్ట్రిక్ట్ అత్యుత్తమ క్లబ్‌గా
# 'లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్'

### సేవా కార్యక్రమాలను గుర్తించి ప్రతిష్టాత్మక అవార్డులు అందజేసిన జిల్లా గవర్నర్ డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య







**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) జూన్ 30:** లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ ప్రెసిడెంట్ డాక్టర్ రామ నరసయ్య ఆధ్వర్యంలో నిరంతరం నిర్వహిస్తున్న నిరుపమాన సేవా కార్యక్రమాలకు గాను, లయన్స్ 320 ఎఫ్ డిస్ట్రిక్ట్ పరిధిలో లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ అత్యుత్తమ క్లబ్‌గా నిలిచింది. క్లబ్ ద్వారా సమాజానికి అందించిన విస్తృత సేవలను గుర్తించిన లయన్స్ జిల్లా గవర్నర్ డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య శనివారం రాత్రి జరిగిన లయన్స్ క్లబ్ వార్షిక వేడుకల్లో ప్రతినిధులకు అత్యుత్తమ పురస్కారాలను అందజేశారు.ఈ లయన్స్ క్లబ్ కాల పరిమితిలో డాక్టర్ రామ నరసయ్య నేతృత్వంలో ఎన్నో ఆదర్శవంతమైన కార్యక్రమాలను చేపట్టారు. వాటిలో ముఖ్యమైనవి.ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా 'ఆల్ ఇన్ వన్' బుక్స్ పంపిణీ.నిరుపేద వైద్య విద్యార్థులకు (మెడికల్ స్టూడెంట్స్) ఉన్నత చదువుల కోసం ఆర్థిక సహాయం అందజేత. తొర్రూర్ గవర్నమెంట్ హాస్పిటల్‌కు రక్షణగా ప్రహరీ గోడ (కాంపౌండ్ వాల్) నిర్మాణం.గుర్తు స్కూల్లో అదనపు గది నిర్మించడం జరిగింది సన్నూరు గ్రామంలో ప్రయాణికుల సౌకర్యార్థం నూతన బస్టాండ్ నిర్మాణం.మరణానంతరం పలువురి నుండి విజయవంతంగా 'ఐ బాల్ కలెక్షన్స్' సేకరించి అంధుల జీవితాల్లో వెలుగులు నింపడం.పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు నిరంతర సహాయ సహకారాలు అందించడం.క్లబ్ సాధించిన అద్భుత ప్రగతికి గాను పలువురు ప్రతినిధులకు అత్యుత్తమ అవార్డులు లభించాయి.ప్రెసిడెంట్ డాక్టర్ రామ నరసయ్య, సెక్రటరీ ముడుపు రవీందర్ రెడ్డి, ట్రెజరర్ వజినపల్లి శ్రీనివాస్.జాయింట్ సెక్రటరీ బొనగిరి శంకర్, ఆర్సిదామర సురేష్, జెడ్ సి చిదిరాల నవీన్.సమాజ సేవలో చురుగ్గా పాల్గొన్న రేగురి వెంకన్న, డాక్టర్ రాజేందర్ రెడ్డి, తమ్మెర లక్ష్మీనరసింహారావు, తుమ్మేటి వెంకట్ రెడ్డి, డాక్టర్ కిరణ్ కుమార్, తంగళ్ళపల్లి వెంకన్న కు వారి సేవలను గుర్తిస్తూ జిల్లా గవర్నర్ ప్రత్యేక పురస్కారాలను అందజేసి అభినందించారు. లయన్స్ క్లబ్ బాధ్యులు మాట్లాడుతూ.. లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ సేవా కార్యక్రమాలను గుర్తించి ఇంతటి ప్రతిష్టాత్మక అవార్డులు అందించిన జిల్లా గవర్నర్‌కు ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలతో తొర్రూర్ పరిసర ప్రాంతాల్లోని పేద ప్రజలకు అండగా ఉంటామని ఆకాంక్షించారు.

# చౌటుప్పల్‌లో ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ





**తొలి అక్షరం/చౌటుప్పల్, జూన్ 30 :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ మహిళా శక్తి పథకం కింద చౌటుప్పల్ మున్సిపాలిటీలో మహిళా సంఘాల సభ్యులకు చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి మొగుదాల పావని రమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరుకాగా, మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకటేశ్వర నాయక్ అధ్యక్షత వహించారు.మున్సిపాలిటీ పరిధిలోని 618 మహిళా సంఘాలకు చెందిన సభ్యులకు దశలవారీగా చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. తొలి విడతలో 20 మహిళా సంఘాలకు చెందిన 192 మంది సభ్యులకు చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ చీరలను అందజేశారు. అలాగే వివిధ వార్డుల కౌన్సిలర్లు తమ తమ వార్డుల మహిళా సంఘాల సభ్యులకు చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ, మహిళల ఆర్థిక, సామాజిక సాధికారతే ప్రభుత్వ లక్ష్యమని, మహిళా సంఘాల అభివృద్ధి కోసం మున్సిపాలిటీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు, షాదీఖానా చైర్మన్ కరీం, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, రిసోర్స్ పర్సన్స్, మెప్మా సిబ్బంది, మహిళా సంఘాల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# "యూరియాపై రైతులకు భారమే భారం!"

### ఢిల్లీ మాధవరెడ్డి టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చౌటుప్పల్ మండలం



**తొలి అక్షరం/చౌటుప్పల్, జూన్ 30 :** వ్యవసాయ సీజన్‌లో రైతులకు అత్యవసరమైన యూరియా కోసం ప్రభుత్వం సరైన పంపిణీ వ్యవస్థను ఏర్పాటు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఢిల్లి మాధవరెడ్డి విమర్శించాడు.రైతులు ఆన్‌లైన్‌లో యూరియా బుక్ చేసుకున్నప్పటికీ, తమ గ్రామంలో కాకుండా దూర ప్రాంతాల్లోని కేంద్రాల నుంచి బస్తాలు తీసుకురావాల్సిన పరిస్థితి నెలకొంది.ఒక్క యూరియా బస్తా ధర రూ.267 మాత్రమే అయినప్పటికీ, ఐదు బస్తాలకు రూ.1,335 చెల్లించాల్సి వస్తోంది. వాటిని తీసుకురావడానికి ఆటో రవాణా ఖర్చు మరో రూ.600 నుంచి రూ.800 వరకు అవుతోంది. దీంతో ఒక్కో యూరియా బస్తా రైతుకు రూ.550 నుంచి రూ.600 వరకు పడుతోంది. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రైతులు అనవసరంగా అదనపు భారం మోయాల్సి వస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామాల వారీగా యూరియా అందుబాటులో ఉంచకుండా రైతులను దూర ప్రాంతాలకు తిప్పించడం వల్ల సమయం, డబ్బు రెండూ వృథా అవుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రైతులకు ఇబ్బందులు కలిగిస్తున్న ఈ విధానాన్ని వెంటనే సవరించి, ప్రతి గ్రామానికి సమీపంలోనే యూరియా అందుబాటులో ఉంచేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. రైతుల కష్టాలను పట్టించుకోకుండా వ్యవహరిస్తే ప్రభుత్వం తీవ్ర ప్రజా వ్యతిరేకతను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను విరమించాలి

### • సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జాంగీర్






**తొలి అక్షరం/చౌటుప్పల్, జూన్ 30 :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల సామాన్య ప్రజల జీవనం రోజురోజుకు మరింత భారంగా మారుతోందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జాంగీర్ విమర్శించారు.డీజిల్, పెట్రోల్, వంట గ్యాస్ ధరలను పదేపదే పెంచడం వల్ల రవాణా ఖర్చులు పెరిగి, నిత్యావసర వస్తువుల ధరలు అమాంతం పెరిగాయని ఆయన అన్నారు. పెరుగుతున్న ధరల కారణంగా పేద, మధ్యతరగతి కుటుంబాలు నిత్యావసర వస్తువులను కూడా కొనలేని దుస్థితిలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజలపై పెరుగుతున్న ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరలను తగ్గించాలని, నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజా వ్యతిరేక విధానాలను విరమించి, ధరల నియంత్రణకు తక్షణ చర్యలు చేపట్టాలని ప్రభుత్వాలను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరు బాలరాజు బూర్గు కృష్ణారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా రాగిరి కిష్టయ్య గంగ దేవి సైదులు గోసిక కరుణాకర్ గడ్డం వెంకటేశం మండల కార్యదర్శి వర్గ సభ్యులు తడక మోహన్ చింతల సుదర్శన్ బోయ యాదయ్య మండల కమిటీ సభ్యులు ఆదిమూలం నందీశ్వర్ అంతటి అశోక్ పొట్ట శ్రీనివాస్ పల్లె మధు కృష్ణ లమంచి సంజీవ బోదాసు వెంకటేష్ కొండే శ్రీశైలం కొంతం సుశీల చెరుకు లక్ష్మమ్మ బత్తుల శ్రీశైలం గోపన పోయిన లక్ష్మణ్ ఆకుల ధర్మయ్య పర్ని ధర్మారెడ్డి ఎండి ఖయ్యూం గుండబోయిన రాములు ఐలయ్య కృష్ణ రత్నం శ్రీకాంత్ కొంతము శ్రీనివాస్ రెడ్డి నేరేడు మహేష్ యాట బాలరాజు ఇట్టబోయిన శేఖర్ చప్పిడి శ్రీనివాస్ రెడ్డి ఉష్కాగుల శీను రమేష్ తిగుళ్ల శ్రీనివాస్ జంగం అంజయ్య రాపోలు పద్మ చెరుకు రమేష్ చింతల మధు గొర్రె మల్లారెడ్డి మంద పల్లె సత్యం చేకూరి ఈదయ్య బుచ్చిరెడ్డి విగ్నేష్ రెడ్డి యాట సుధాకర్ కస్తూరి లింగస్వామి ఆట ముత్యాలు తదితరులు పాల్గొన్నారు

# వెదురు మొక్కల పెంపకంపై అవగాహనా



**తొలి అక్షరం/మహాదేవపూర్, జూన్ 30:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని మద్దులపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో వెదురు మొక్కల పెంపకంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం రాజన్న, సీసీ శశికాంత్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ.. వెదురు సాగు తక్కువ పెట్టుబడితో దీర్ఘకాలికంగా అధిక ఆదాయాన్ని అందించే ఉపాధి మార్గమని తెలిపారు. 15 గుంటల భూమిలో సుమారు 60 వెదురు మొక్కలను నాటడం ద్వారా రైతులు మంచి ఆదాయం పొందవచ్చని వివరించారు.వెదురు మొక్కలు మూడు సంవత్సరాల్లో కోతకు సిద్ధమవుతాయని, సాగు నిర్వహణ కోసం 15 గుంటలకు సంవత్సరానికి రూ.15 వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేస్తామని తెలిపారు. కోతకు వచ్చిన వెదురు ద్వారా రైతులకు సంవత్సరానికి సుమారు రూ.50 వేల వరకు ఆదాయం పొందే అవకాశం ఉందని పేర్కొన్నారు. రైతులు సంప్రదాయ పంటలతో పాటు వెదురు సాగుపై కూడా దృష్టి సారించి ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సరిత, ఉపసర్పంచ్ లచ్చిరెడ్డి, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గురువు ఋణం తీర్చుకున్న శిష్యుడు



### ఎస్పీ చేతుల మీదుగా ఉపాధ్యాయుడికి ఘన సత్కారం

### జడ్పీహెచ్ఎస్ స్కూల్ అసిస్టెంట్ దోటి రాములు అండాలుకి ఆత్మీయ వీడ్కోలు

### ముఖ్య అతిథిగా సూర్యాపేట ఎస్పీ కే. నరసింహ పాల్గొనడం విశేషం





**తొలి అక్షరం/చౌటుప్పల్, జూన్30:** చౌటుప్పల్ మండలం జడ్పీహెచ్ఎస్ చిన్నకొండూరులో స్కూల్ అసిస్టెంట్ (భౌతికశాస్త్రం)గా విశిష్ట సేవలందించిన శ్రీ దోటి రాములు అండాలు ఉద్యోగ విరమణ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సూర్యాపేట జిల్లా ఎస్పీ కే. నరసింహ, ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరై, దోటి రాములు అండాలు ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. తనకు విద్య నేర్పిన గురువు ఉద్యోగ విరమణ కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందని అన్నారు.ఉపాధ్యాయులు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తారని, విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేసే గురువుల సేవలు చిరస్మరణీయమని అన్నారు. దోటి రాములు అండాలు తమ సుదీర్ఘ సేవా కాలంలో వేలాది మంది విద్యార్థులను తీర్చిదిద్దారని కొనియాడారు.ఉద్యోగ విరమణ పొందిన దోటి రాములు అండాలు మాట్లాడుతూ....తనకు సహకరించిన విద్యాశాఖ అధికారులు, సహచర ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు పాల్గొని దోటి రాములు అండాలు గారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ సత్కరించారు.

# భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ని వలిగొండ మండల బిజెపి నాయకులు స్వాగతం పలికిన బిజెపి నాయకులు

**తొలి అక్షరం :వలిగొండ జూన్ 30:** తెలంగాణలో పర్యటనలో భాగంగా హైదరాబాదు నుండి వరంగల్ కు బయలుదేరు మార్గమధ్యంలో, టోల్ ప్లాజా వద్ద స్వాగతం పలికిన బిజెపి నాయకులు ఈ కార్యక్రమంలో. సోలిపురం శ్రీకాంత్ రెడ్డి, మంద నరసింహ ముదిరాజ్, బంధారపు రాములు అశోక్ రెడ్డి రాధారపు మల్లేశం, ఎర్రబోలు జంగయ్య మందుల నాగరాజు, రంజిత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





# రైతు భరోసా నిధుల విడుదల.. రైతుల ఖాతాల్లోకి రూ.6,000 జమ

- రైతుల కన్నుల్లో ఆనందం, హర్షం వ్యక్తం చేసిన రైతులు
- పబ్బు రాజు గౌడ్ కాంగ్రెస్ పార్టీ డి సి సి ఉపాధ్యక్షులు యాదాద్రి భువనగిరి జిల్లా




**తొలి అక్షరం/చౌటుప్పల్, జూన్ 30 :**తెలంగాణ ప్రభుత్వం రైతులకు మరోసారి శుభవార్త అందించింది. రైతు భరోసా పథకం కింద ఎకరానికి రూ.6,000 చొప్పున ఆర్థిక సాయాన్ని విడుదల చేసింది. ఈ నిధులు అర్హులైన రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ కానున్నాయి అని పబ్బు రాజు గౌడ్ కాంగ్రెస్ పార్టీ డిసిసి ఉపాధ్యక్షులు యాదాద్రి భువనగిరి జిల్లా అన్నారు.ఈ విడతలో 41.37 లక్షల మంది రైతులకు ప్రయోజనం చేకూరనుండగా, మొత్తం రూ.2,482 కోట్ల నిధులను ప్రభుత్వం విడుదల చేసింది.ఇప్పటికే రెండు ఎకరాల వరకు భూమి కలిగిన రైతుల ఖాతాల్లో నిధులు జమ చేసే ప్రక్రియ ప్రారంభమైంది. అలాగే, 73.32 లక్షల మంది రైతులకు మొత్తం రూ.9,000 కోట్ల వరకు దశలవారీగా రైతు భరోసా నిధులు విడుదల చేయనున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది.హైదరాబాద్‌లో విడుదల చేసిన బటన్ ద్వారా ముఖ్యమంత్రి రైతు భరోసా నిధులను విడుదల చేయగా, రాష్ట్రవ్యాప్తంగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతున్నాయి. ఈ ఆర్థిక సాయం రైతులకు సాగు ఖర్చుల భారం తగ్గించడంలో తోడ్పడుతుందని ప్రభుత్వం పేర్కొంది. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతుల పట్ల నిబ్బదత్తుతో పనిచేస్తుందని ఎన్ని విమర్శలు చేసిన మళ్లీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తత్యం అని అన్నారు.

# ఎంపీడీఓ బోడేపూడి వేణుమాధవ్ పదవీ విరమణ సన్మాన సభ

## 36 సంవత్సరాలు పూర్తి చేసుకొని ప్రజల మన్నన పొందిన వేణుమాధవ్

**తొలి అక్షరం/పెద్దవంగర జూన్ 30:** మండల కేంద్రం లోని సాయి గార్డెన్ లో జరిగిన మండల ఎంపీడీఓ వేణుమాధవ్ పదవి విరమణ కార్యక్రమం లో దీప్యూటీ కలెక్టర్ పురుషోత్తం మాట్లాడుతూ వేదికపై ఉన్న పెద్దలకు, ఉద్యోగ మిత్రులకు, ప్రజాప్రతినిధులకు, జర్నలిస్టు సోదరులకు, మండల ప్రజలకు నమస్కారం అన్నారు ఈరోజు మన పెద్దవంగర మండలానికి తీపి బాధ కలిగించే రోజు. 36ఏళ్ల సుదీర్ఘ సేవల తర్వాత మన ఎంపీడీఓ వేణుమాధవ్ పదవీ విరమణ చేస్తున్నారు. వేణుమాధవ్ గారు – సేవకు నిర్వచనం రోడ్డు, నీళ్లు, పెన్షన్ – ఏ సమస్య వచ్చినా "ప్రపోజల్ పెట్టాం" అని వదిలేయలేదు. కలెక్టర్ గారి దగ్గర, ఎమ్మెల్యే గారి దగ్గర పోరాడి సాధించిన దాకా వదలలేదు. అందుకే ఇవాళ మన మండలం ఇంత అభివృద్ధిలో ఉంది.అన్నారు మండల పోలీస్ డిపార్ట్మెంట్ ఎస్ ఐ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ ఎంపీడీఓ సమన్వయం శాంతిభద్రతలు అంటే పోలీస్ ఒక్కరితో కాదు. ఎంపీడీఓ సహకారం లేకపోతే ఒక్క అడుగు ముందుకు పడదు. గ్రామంలో గంజాయి దొరికినా, భూమి తగాదా వచ్చినా మొదట ఫోన్ చేసేది వేణుమాధవ్ గారికే. "డ్రగ్స్ రహిత పెద్దవంగర" అనే





నినాదం మాది మాత్రమే కాదు, ఆయనది కూడా. ప్రతి గ్రామసభలో "మన పిల్లలను కాపాడుకుందాం" అని మొదట మాట్లాడేది ఆయనే అన్నారు . మంచి చేస్తే అది కూడఅసలైన సన్మానం ఏంటి శాలువా, పూలదండ ఒకరోజు సన్మానం. నిజమైన సన్మానం – ఆయన కలలు కన్న "డ్రగ్స్ లేని, గొడవలు లేని, అభివృద్ధి చెందిన పెద్దవంగర"ను నిజం చేయడం. ఈ వేదికపై ప్రమాణం చేద్దాం 6నెలల్లో పెద్దవంగరను జిల్లాలో నంబర్ 1 మండలంగా నిలబెడతాం. అదే వేణుమాధవ్ గారికి మనం ఇచ్చే రిటైర్మెంట్ గిఫ్ట్. వీడ్కోలు కాదు వేణుమాధవ్ గారూ, మీరు ఉద్యోగం నుంచి రిటైర్ అవుతున్నారు కానీ సేవ నుంచి కాదు. మీ అనుభవం మాకు ఎప్పుడూ కావాలి. ఏ సమస్య వచ్చినా మొదట మిమ్మల్నే అడుగుతాం. మీరు ఆరోగ్యంగా వందేళ్లు వర్ధిల్లాలి.అన్నారు **అధికారి అంటే సేవకుడు అని నిరూపించారు. మీ స్ఫూర్తితో మేము పని చేస్తాం.** వేణుమాధవ్ గారికి హృదయపూర్వక పదవీ విరమణ శుభాకాంక్షలు. మీ సేవ మరువలేనిదీ అన్నారు ఈ కార్యక్రమం లో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మధుసూదన్ రాజ్. జిల్లా పంచాయతీ రాజ్ అధికారి హరిప్రసాద్. తొర్రూర్ డివిజన్ పంచాయతీ అధికారి పుల్లారావు. సభ అధ్యక్షులు సర్పంచ్ ముద్దసాని పారిజాతం సురేష్. రిటైర్డ్ డిప్యూటీ సీఈవో నర్మదా. మండల తాసిల్దార్ వినోద్ కుమార్. మండల ఎస్సై ప్రమోద్ కుమార్ గౌడ్. మండల వ్యవసాయ అధికారి స్వామి ఎంఈఓ శ్రీనివాస్. కురవి ఎంపీడీవో వీరబాబు. మరిపెడ బంగ్లా ఎంపీడీవో వేణుమాధవ్ రెడ్డి. వివిధ మండలాల అధికారులు బంధువులు కుటుంబ సభ్యులు ఎంపీడీవో సిబ్బంది తాసిల్దారు సిబ్బంది జిపి కార్యదర్శి స్థానిక సర్పంచులు మండల ప్రజా ప్రతినిధులు అభిమానులు జ్ఞాపికను అందజేస్తూ పూలమాల శాలువాతో దంపతులకు సన్మానం చేశారు

# మండల కాంగ్రెస్ నూతన అధ్యక్షుడు రంగు మురళిగౌడ్



**తొలి అక్షరం/పెద్దవంగర జూన్ 30:**మండల కాంగ్రెస్ పార్టీ నూతన మండల అధ్యక్షుడిగా తనను నియమించిన పార్టీ అధిష్టానానికి కోరిపల్లి గ్రామ సర్పంచ్ రంగు మురళి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి మండల అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.తనకు అప్పగించిన బాధ్యతను అత్యంత నిబద్ధతతో నిర్వహిస్తూ, మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ అందరినీ కలుపుకొని ముందుకు సాగుతానని తెలిపారు.పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ప్రతి నాయకుడు, కార్యకర్త సహకారంతో మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రంగు మురళి పేర్కొన్నారు.ఈ బాధ్యతను తనపై ఉంచిన నమ్మకానికి తగ్గట్టుగా ప్రజలకు, పార్టీకి సేవ చేస్తానని పత్రిక ప్రకటనలో తెలిపారు

# రిజిస్ట్రేషన్ల 'లాక్'.. జనం బేజాక్!


## మొరాయించిన సర్వర్లు.. సబ్-రిజిస్ట్రార్ ఆఫీసుల్లో గంటల తరబడి పడిగాపులు
## శుభముహూర్తాలు చూసుకుని వస్తే..
## శాపంగా మారిన సాంకేతిక లోపాలు

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ జూన్ 30:** అది ఒక సబ్–రిజిస్ట్రార్ కార్యాలయం. ఉదయం 9 గంటలకే అక్కడ పండగ వాతావరణం నెలకొంది. జీవితకాల కష్టార్జితంతో సొంతింటి కల నిజం చేసుకోబోతున్న ఒక మధ్యతరగతి కుటుంబం.. చేతిలో డాక్యుమెంట్ల సంచీతో, ముఖంలో వెయ్యి ఓల్టుల వెలుగుతో లోపలికి అడుగుపెట్టింది. పక్కనే.. ఎంతో కాలంగా నలుగుతున్న భూమి సమస్య కొలిక్కి వచ్చి, అమ్మకం డబ్బులతో కూతురి పెళ్లి చేయాలనుకుంటున్న ఒక వృద్ధ తండ్రి. ముహూర్తం బాగుందని, అంతా సవ్యంగా సాగుతుందని ఆశగా వచ్చారు. కానీ, సమయం గడుస్తున్న కొద్దీ అక్కడ వాతావరణం నిశ్శబ్దంగా, ఆపై ఆందోళనకరంగా మారిపోయింది. కారణం.. ప్రభుత్వ కంప్యూటర్ తెరలపై నిర్జీవంగా కనిపిస్తున్న ఆ ఒక్క ముక్క: లిసర్వర్ నాట్ రెస్పాండింగ్!" తెలంగాణవ్యాప్తంగా రిజిస్ట్రేషన్ల శాఖలో సాంకేతిక సమస్యల పేరిట సాగుతున్న 'సర్వర్ల సమ్మె' సగటు మనిషి గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తోంది. సాంకేతికతతో పనులు వేగవంతం అవుతాయని భావిస్తే, అదే సాంకేతికత ఇప్పుడు ప్రజల పాలిట శాపంగా మారింది.

**ఆశల 'స్లాట్'.. ఆందోళనల 'ప్లాట్'!**

ముందస్తుగా డబ్బులు చెల్లించి, ఎంతో కష్టపడి స్లాట్






బుక్ చేసుకున్న వారికి నిరాశే ఎదురవుతోంది. ఆస్తుల కొనుగోలు, అమ్మకాల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకున్న వారు, సాక్షులను వెంటబెట్టుకుని కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. బ్యాంకు రుణాలు మంజూరై, రిజిస్ట్రేషన్ పత్రాలు సమర్పిస్తేనే డబ్బు చేతికి వస్తుందనే నిబంధన ఉన్న వారు నిలువునా విలవిల్లాడుతున్నారు లిటోకెన్ ఉంది.. టెక్నాలజీ లేదు!లి "ఉదయం నుంచి దాహం, ఆకలి పక్కనబెట్టి కూర్చున్నాం. టోకెన్ నెంబర్ వచ్చింది కానీ, కంప్యూటర్ పనిచేయడం లేదంటున్నారు. అవతలి వాళ్లకి అర్జంటుగా డబ్బులు ఇవ్వాలి. ఈరోజు కాకపోతే ఒప్పందం రద్దవుతుందని భయపెడుతున్నారు. మా బాధ ఎవరికి చెప్పుకోవాలి?" లికృష్ణమూర్తి, ఆందోళనలో ఉన్న ఒక కొనుగోలుదారుడు

**నిలిచిన చక్రం.. ఉపాధిపై 'వజ్రాఘాతం'**

రిజిస్ట్రేషన్ కార్యాలయాల నమ్ముకుని బతుకుతున్న అనుబంధ రంగాల పరిస్థితి మరీ దారుణంగా తయారైంది. సర్వర్లు డౌన్ కావడంతో డాక్యుమెంట్ రైటర్ల కలాల నుంచి సిరా ఆగిపోయింది. స్టాంపుల విక్రేతలు బోసిపోయిన ముఖాలతో కూర్చున్నారు. రియల్ ఎస్టేట్ రంగానికి ఈ సాంకేతిక లోపం పెద్ద బ్రేక్‌గా మారింది. రోజువారీ కూలీ లాగా డాక్యుమెంట్లు రాసి పొట్టపోసుకునే ఎంతో మంది రైటర్లు, జనం లేక కార్యాలయాలు వెలవెలబోతుండటంతో ఉపాధి కోల్పోతున్నారు. కార్యాలయ సిబ్బంది సైతం అటు ప్రజల ఆగ్రహాన్ని భరించలేక, ఇటు పై అధికారులకు సమాధానం చెప్పలేక చేతులెత్తేస్తున్నారు.

**ఖజానా నింపే శాఖకే ఈ గతి ప్రార్థనలా?**

రాష్ట్ర ప్రభుత్వానికి సింహ భాగం ఆదాయాన్ని సమకూర్చే 'అక్షయపాత్ర' లాంటి రిజిస్ట్రేషన్ల శాఖలో తరచూ ఇలాంటి అంతరాయాలు కలగడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఐటీ హబ్‌గా దూసుకుపోతున్న రాష్ట్రంలో, రిజిస్ట్రేషన్ సర్వర్లు పదే పదే మొరాయించడం వెనుక ఉన్న లోపాలను ఎందుకు సవరించలేకపోతున్నారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. సాంకేతిక సమస్యలను తాత్కాలికంగా 'ప్యాచ్ వర్క్' చేయడం కాకుండా, శాశ్వత పరిష్కారం చూపాలన్నదే ప్రజా డిమాండ్. ఇప్పటికైనా పాలకులు, ఉన్నతాధికా రులు స్పందించి ఈ వ్యవస్థను దారిలో పెట్టకపోతే.. జనం నమ్మకం మరింత 'లాక్' అయిపోయే ప్రమాదం ఉంది.

# పాల సంఘం చైర్మన్‌ను సన్మానించిన నాయకులు



**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 30:** రామన్నపేట మండలం దుబ్బాక గ్రామానికి చెందిన నీల చెన్నకేశవులను అన్ని పార్టీల నాయకులు కలిసి దుబ్బాక పాల సంఘం చైర్మన్ గా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన చైర్మన్ ను నాయకులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ మండలాధ్యక్షుడు పోషబోయిన మల్లేశం మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు గుండాల రాంబాబు అఖిలపక్ష నాయకులు ఆవుల శ్రీధర్ గుండాల శేఖర్ సింగారపు రమేష్ వరికుప్పల పెద్ద మైసయ్య శాంతి కుమార్ యాదగిరి తదితరులు పాల్గొనడం జరిగింది

# అనిల్ కుమార్ సేవలు చిరస్మరణీయం: ఆకుల గాంధీ

- ఉద్యోగ విరమణ సందర్భంగా ఘన సత్కారం



**తొలి అక్షరం/ఖమ్మం, జూన్ 30:** భారత జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) ఖమ్మం శాఖలో విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందిన అనిల్ కుమార్‌ను లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ సమాఖ్య (ఎల్ఐఏఏఎఫ్ఐ) మాజీ జాతీయ కార్యవర్గ సభ్యులు ఆకుల గాంధీ ఘనంగా సత్కరించారు.ఎల్ఐసీ కార్యాలయంలోని ఎంప్లాయీస్ క్లబ్ రూంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో అనిల్ కుమార్‌కు శాలువా కప్పి సన్మానించిన ఆకుల గాంధీ, సంస్థ అభివృద్ధికి ఆయన అందించిన సేవలు, చేసిన కృషి ఎప్పటికీ గుర్తుండిపోతాయని అన్నారు. అనిల్ కుమార్ తనకు సన్నిహిత మిత్రుడని, ఆత్మీయుడని పేర్కొంటూ ఆయన భవిష్యత్ జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎల్ఐసీ బ్రాంచ్ మేనేజర్ బాలాజీ నాయక్‌తో పాటు లింగయ్య, వనిత, భద్రయ్య, రామలింగం, సురేష్, మధుసూదన్, హనుమంతరావు, శ్రీనివాసరావు, చక్రపాణి, వీరయ్య, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సర్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

## ఫరూక్ నగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాయికల్ శ్రీనివాస్
## ఓటర్ల జాబితా సవరణపై కాంగ్రెస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలి
## సాయి కృష్ణ బ్లాంకెట్ హాల్లోఫరూక్ నగర్ మండల బీఎల్ఏలు, ముఖ్య కార్యకర్తల సమావేశం

**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 30:** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్యక్రమంపై ప్రతి కాంగ్రెస్ కార్యకర్త అప్రమత్తంగా ఉండాలని ఫరూక్‌నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాయికల్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. షాద్‌నగర్ పట్టణంలోని సాయి కృష్ణ బ్లాంకెట్ హాల్లో బీఎల్ఏలు, ముఖ్య కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన సర్ ప్రక్రియపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హుడైన పౌరుడు తన ఓటు హక్కును కోల్పోకుండా చూడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. సర్ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, బూత్ స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా కృషి చేయాలని సూచించారు. ఓటర్ల వివరాల పరిశీలన, అవసరమైన మార్పులు, చేర్పులు, తొలగింపులు ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా జరిగేలా చూడాలని పేర్కొన్నారు. గ్రామ గ్రామాన పార్టీ బలోపేతానికి సర్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని కార్యకర్తలకు సూచించారు. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో సర్ కార్యక్రమాన్ని పకడ్బందీగా



నిర్వహిస్తామని, అసలైన ఓటర్లకు ఎలాంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. బీఎల్ఏలపై పూర్తి బాధ్యత ఉందని, ప్రతి ఓటరుకు న్యాయం జరిగేలా పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఫరూక్‌నగర్ మండల సర్ కార్యక్రమ ఇన్‌చార్జిలు బాదేపల్లి సిద్ధార్థ, కరుణాకర్, జితేందర్ పాల్గొన్నారు. అలాగే మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్, సీనియర్ నాయకులు రఘునాయక్, సర్పంచుల సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు శివారెడ్డి, మండల సంఘం అధ్యక్షుడు రాయికల్ శ్రీనివాస్, నెహ్రూ నాయక్ తదితరులు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన 61 మంది బీఎల్ఏలు పాల్గొనగా, పెద్ద సంఖ్యలో సర్పంచులు, ఉపసర్పంచులు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు హాజరై సర్ ప్రక్రియ విజయవంతానికి కృషి చేయాలని సంకల్పించారు.

# రాజా వరప్రసాద్‌పై సుమోటో కేసు నమోదు చేయాలి

**షాద్‌నగర్ టీజేఏసీ మాజీ చైర్మన్ టీ.జి. శ్రీనివాస్**

**తెలంగాణ తల్లి విగ్రహంపై వివాదాస్పద వ్యాఖ్యలు సరికావు**

**షాద్‌నగర్ నియోజకవర్గంలో శాంతిభద్రతలకు భంగం కలిగించే వాతావరణాన్ని సృష్టించేందుకు కుట్ర**

**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 30:** షాద్‌నగర్‌లో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే ధ్వంసం చేస్తానంటూ బహిరంగంగా వ్యాఖ్యానించిన రాజా వరప్రసాద్‌పై పోలీసులు సుమోటోగా కేసు నమోదు చేయాలని తెలంగాణ పొలిటికల్ జేఏసీ (టీజేఏసీ 20122017) మాజీ చైర్మన్ టీ.జి. శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ తల్లి విగ్రహంపై అనుచిత వ్యాఖ్యలు చేయడం చట్టరీత్యా నేరమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా తెలంగాణ తల్లి రూపాన్ని ఆమోదించి గెజిట్ విడుదల చేసిందని, రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రతిష్ఠించడమే కాకుండా రాష్ట్రంలోని 33 జిల్లాల కలెక్టరేట్ కార్యాలయాల్లో కూడా తెలంగాణ తల్లి విగ్రహాలను ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. తెలంగాణ తల్లి అనేది ఏ ఒక్క రాజకీయ పార్టీకి సంబంధించిన అంశం కాదని, అది తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి, రాష్ట్ర అస్తిత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు. ప్రభుత్వం మరియు రాజకీయ పార్టీ మధ్య ఉన్న వ్యత్యాసాన్ని గుర్తించకుండా చేస్తున్న వ్యాఖ్యలు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమని విమర్శించారు. రాజా వరప్రసాద్ తన వ్యాఖ్యల ద్వారా షాద్‌నగర్ నియోజకవర్గంలో శాంతిభద్రతలకు భంగం కలిగించే వాతావరణాన్ని సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ప్రజల్లో విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా కాకుండా ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని సూచించారు. ఇప్పటికైనా బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ తెలంగాణ సమాజ భావోద్వేగాలను గౌరవించాలని, వ్యక్తిగత రాజకీయ ప్రయోజనాల కోసం అనవసర వివాదాలకు తావివ్వకూడదని టీ.జి. శ్రీనివాస్ హితవు పలికారు. అలాగే ఇలాంటి వ్యాఖ్యలు తమ వ్యక్తిగత ప్రతిష్ఠతో పాటు పార్టీ ప్రతిష్ఠను కూడా దెబ్బతీస్తాయని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై దృష్టి సారించి నిర్మాణాత్మక రాజకీయాలు చేస్తేనే ప్రజల ఆదరణ లభిస్తుందని, లేకపోతే చరిత్రలో ప్రజావ్యతిరేక వైఖరితో గుర్తుండిపోతారని ఆయన హెచ్చరించారు.



# ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలి

**జాతీయ బీసీ జనసేన డిమాండ్**

**పెండింగ్ బకాయిల విడుదలకు రాష్ట్రవ్యాప్తంగా బంద్‌కు పిలుపు**

**కళాశాలల ప్రిన్సిపాళ్లను కలిసి మద్దతు కోరిన బీసీ జనసేన నాయకులు**

**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 30:** పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ జాతీయ బీసీ జనసేన ఆధ్వర్యంలో బంద్‌కు పిలుపునిచ్చినట్లు ఆ సంఘం నాయకులు తెలిపారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య, అధికార ప్రతినిధి రాగ్య అరుణ్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాలల ప్రిన్సిపాళ్లను కలిసి బంద్‌కు సహకరించాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. నిధుల విడుదలలో జాప్యం కారణంగా పేద, మధ్యతరగతి విద్యార్థులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ బకాయిలను విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని బీసీ జనసేన నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ జనసేన అధ్యక్షులు కత్తి చంద్రశేఖరప్ప, రాష్ట్ర నాయకులు బోయ చెన్నయ్య, నియోజకవర్గ అధ్యక్షులు గడ్డమీద రమేష్, రాష్ట్ర నాయకులు వెంకటయ్య టీచర్, రాష్ట్ర విద్యార్థి విభాగం అధ్యక్షులు వడ్ల అఖిల్ చారి, సాయి భరత్, వెంకటేష్, నరసింహులు, ప్రభాకర్, రాములు పాల్గొన్నారు.





# స్వానిధి మహోత్సవ్ - 2026

**వీధి వ్యాపారుల ఆర్థిక స్వావలంబనే ప్రభుత్వ లక్ష్యం**

**పాల్గొన్న జిల్లా కలెక్టర్,జీడబ్ల్యూఎంసీ ప్రత్యేక అధికారి చాహత్ బాజ్‌పాయ్**

**తొలి అక్షరం/ హన్మకొండ ప్రతినిధి:** వీధి వ్యాపారుల ఆర్థిక స్వావలంబన,జీవనోపాధి భద్రత,సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని హనుమకొండ జిల్లా కలెక్టర్,గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జీడబ్ల్యూఎంసీ) ప్రత్యేక అధికారి చాహత్ బాజ్‌పాయ్ అన్నారు.గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జీడబ్ల్యూఎంసీ),పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం హనుమకొండలోని అంబేద్కర్ భవన్లో నిర్వహించిన స్వానిధి మహోత్సవ్2026 కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్నీ ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,వీధి వ్యాపారుల ఆర్థిక ప్రగతి,స్వయం ఉపాధి బలోపేతం,కుటుంబాల జీవన ప్రమాణాల మెరుగుదలే స్వానిధి మహోత్సవ్ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి అర్హులైన వీధి వ్యాపారి సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా మరింత అభివృద్ధి సాధించాలని సూచించారు.జీడబ్ల్యూఎంసీ పరిధిలో వీధి వ్యాపారులకు ప్రభుత్వం అందిస్తున్న రుణాలు,బ్యాంకింగ్ సేవలు,డిజిటల్ లావాదేవీల సౌకర్యాలు,ఇతర సంక్షేమ పథకాలన్నింటినీ ఒకే వేదికపై అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో ఈ మేళాను నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సుమారు 500 మంది వీధి వ్యాపారులు పాల్గొన్నారని చెప్పారు.పీఎం స్వనిధి పథకం కింద మొదటి,రెండో,మూడో విడత రుణాలను పెద్దఎత్తున అందిస్తున్నామని తెలిపారు.పీఎం స్వానిధి పథకం అమలులో గ్రేటర్ వరంగల్ మూడు విడతలలో రుణాల మంజూరులో దేశంలోనే మొదటి స్థానాన్ని సాధించడం విశేష విజయమని పేర్కొన్నారు.పథకంలో నమోదు కాని అర్హులైన వీధి వ్యాపారులకు ఈ మేళా ద్వారా నమోదు చేసుకునే అవకాశం కల్పిస్తున్నామని వివరించారు.డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించేందుకు క్యూఆర్ కోడ్ సదుపాయం, బ్యాంకింగ్ సేవలు,ఆర్థిక సలహాలు కూడా అందిస్తున్నట్లు తెలిపారు.వీధి వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంతో పాటు వారికి అవసరమైన ఆర్థిక,సాంకేతిక,డిజిటల్ సేవలను చేరువ చేయడం ద్వారా స్వయం ఉపాధిని మరింత బలోపేతం చేయడమే ఈ కార్యక్రమం లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు.స్వానిధి మహోత్సవ్‌లో భాగంగా వీధి వ్యాపారులు,వారి కుటుంబ సభ్యులకు వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడంతో పాటు ఆయా పథకాల ప్రయోజనాలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు.డిజిటల్ చెల్లింపులను విస్తృతంగా వినియోగిస్తూ ప్రభుత్వ పథకాల ద్వారా అందుతున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని తమ జీవన ప్రమాణాలను మెరుగుపర్చుకోవాలని పిలుపునిచ్చారు.ప్రస్తుతం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సుమారు 48 వేల మంది స్ట్రీట్ వెండర్లు నమోదయ్యారని,కొత్తగా వ్యాపారం ప్రారంభించే వారికి ఎప్పటికప్పుడు నమోదు అవకాశం కల్పిస్తూ,జాబితాను నిరంతరం నవీకరించాలని అధికారులకు సూచించారు.పీఎం స్వనిధి పథకం జిల్లాలో విజయవంతంగా అమలవుతోందని,మొదటి విడతలో 30 వేల మందికి పైగా,రెండో విడతలో 20 వేల మందికి పైగా,మూడో విడతలో 1011 వేల మందికి పైగా వీధి వ్యాపారులు రుణాలు పొందారని తెలిపారు.ప్రస్తుతం క్రెడిట్ కార్డుల ద్వారా రూ.10 వేల నుంచి రూ.30 వేల వరకు రుణ సౌకర్యం కూడా అందుబాటులో ఉందన్నారు.కామన్ ఇంటరెస్ట్ గ్రూప్ (జ×+)ల ఏర్పాటుతో వీధి వ్యాపారులు బ్యాంకుల నుంచి దశలవారీగా రూ.75 వేల నుంచి రూ.3 లక్షల వరకు రుణాలు పొందే అవకాశం ఉందని,ఈ విధానం వారి ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని చెప్పారు.అంబెద్కర్ భవన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వీధి వ్యాపారులు,మహిళా సంఘాల వివిధ ప్రదర్శన స్టాల్స్‌ను కలెక్టర్ సందర్శించారు.వారు తయారు చేసి విక్రయిస్తున్న వస్తువులు,ఆహార పదార్థాలు,చిరుతిండి ఉత్పత్తులను పరిశీలించి,వాటి తయారీ విధానం,విక్రయాలు, ఆదాయ వివరాలను అడిగి తెలుసుకున్నారు.కొన్ని ఆహార పదార్థాలను రుచి చూసి వారి కృషిని అభినందించారు.ఈ కార్యక్రమంలో వీధి వ్యాపారుల పిల్లలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు హాజరైన అతిథులను విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా వీధి వ్యాపారులు పీఎం స్వానిధి పథకం ద్వారా పొందిన ఆర్థిక సహాయం తమ జీవనోపాధికి ఎలా దోహదపడిందో వివరించారు.ఈ పథకం ద్వారా వ్యాపారాన్ని విస్తరించడంతో పాటు ఆదాయం పెరిగిందని, కుటుంబ ఆర్థిక పరిస్థితి మెరుగుపడిందని తమ విజయగాథలను పంచుకున్నారు.ప్రభుత్వం అందించిన తోడ్పాటుతో స్వయం ఉపాధిలో స్థిరపడగలిగామని వారు తెలిపారు.అనంతరం రుణాలు అందించిన బ్యాంకర్లు,వీధి వ్యాపారులకు శాలువలతో సత్కరించి ఘనంగా సన్మానించారు.మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ రాజేశ్వర్,ఉప కమిషనర్ సమ్మయ్య,ఎల్ డిఎం మహేందర్,జిల్లా పరిశ్రమల శాఖ అధికారి నవీన్ కుమార్,డి ఎం సి రజిత రాణి,టి ఎం సి లు రమేష్ సంబంధిత అధికారులు,వీధి వ్యాపారులు,స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్ఐఆర్ కార్యక్రమంలో ప్రతి ఓటరు భాగస్వామి కావాలి

**• మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ • 'మీ ఓటు మీ హక్కు'... ఓటరు జాబితా సవరణలో భాగస్వామ్యం కావాలని కాంగ్రెస్ నేతల పిలుపు • అర్హులైన ఒక్క ఓటరూ మిస్ కాకూడదు... షాద్‌నగర్‌లో ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు**



**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 30:** షాద్‌నగర్ నియోజకవర్గంలోని ప్రతి అర్హుడైన ఓటరు భారత ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని తమ ఓటరు వివరాలను ధృవీకరించుకోవాలని షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్ ముదిరాజ్, మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి పిలుపునిచ్చారు.మంగళవారం షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 22, 23 వార్డుల పోలింగ్ బూత్‌లను సందర్శించిన వారు, అక్కడ కొనసాగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు, బీఎల్‌వోలు , బీఎల్ఏలు నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని సమీక్షించి, అవసరమైన సూచనలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "మీ ఓటు మీ హక్కు" అనే భావనతో ప్రతి అర్హుడైన ఓటరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఓటరు జాబితాలో పేర్లు సరిగా ఉన్నాయా లేదా పరిశీలించడంతో పాటు, కొత్తగా అర్హత పొందిన వారు నమోదు చేసుకోవాలని, తప్పులు ఉంటే వెంటనే సరిచేయించుకోవాలని సూచించారు.ప్రతి గ్రామం, వార్డు, మున్సిపాలిటీ పరిధిలో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ కార్యక్రమంలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనడంతో పాటు తమ కుటుంబ సభ్యులు, బంధువులు, పొరుగువారికి కూడా అవగాహన కల్పించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో 6వ వార్డు కౌన్సిలర్ రాజు నాయక్, కిషోర్ యాదవ్, అగ్గనూర్ రవితేజ, సురేష్, పరమేశ్వర్, బీఎల్‌వోలు, బీఎల్ఏలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బొల్లారం గణేష్ మృతి చాలా బాధాకరం

**• గర్దాస్ విక్రమ్ సర్పంచ్ ఇంద్రపాలనగరం**



**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 30:** రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామంలో 12వ వార్డు సభ్యులు వడ్లకొండ మల్లేశం బామ్మర్ది మరణించి నెల రోజులు కాకముందే వారి కుమారుడు టేకులసోమరం గ్రామానికి చెందిన బొల్లారం గణేష్ రోడ్డు ప్రమాదం లో మృతి చెందారు ఈ విషయం తెలుసుకొని వారి మృతదేహానికి పూలమాల వేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారిని ఓధార్చిన సర్పంచ్ గర్దాస్ విక్రమ్ అనంతరం రెడ్లరేపాక లో కొమ్మగోని రాములు మేనత్త బంధారపు లక్ష్మమ్మ చనిపోగా వారికీ పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాని ఓదార్చారు ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు ఎస్ బి జంగయ్య మాజీ ఉపసర్పంచ్,మేకల నరేష్ తదితరులు పాల్గొన్నారు

# రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు అధికారులు



**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 30:** రైతు భరోసా నిధులు విడుదల కార్యక్రమం రైతు వేదిక రామనపేట ద్వారా ప్రత్యక్షంగా తిలకిస్తున్న మండల తహసిల్దార్ లాల్ బహదూర్ , పిఏసిఎస్ చైర్మన్ నంద్యాల బిక్షంరెడ్డి . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పున్న జగన్మోహన్ జమీరుద్దీన్ , అక్రమ్ , అబ్రహం , జెల్లెలు పెంటయ్య , పోతరాజు శంకరయ్య, లింగారెడ్డి, పద్మ, మహేష్, వెంకటేశ్వరరావు, దానేష్, ఏపీవో వెంకన్న, వ్యవసాయ విస్తరణ అధికారులు ఎం.శ్రీనివాస్, వి.కీర్తన పాల్గొనడం జరిగినది.

# భద్రకాళీ దేవస్థానం ఆదాయం 85,03,997 రూపాయలు



**తొలి అక్షరం/ హన్మకొండ ప్రతినిధి:** శ్రీ భద్రకాళీ దేవస్థానం హుండీలు విప్పి లెక్కింపు జరుపగారూవ 85,03,997=00 (అక్షరాల ఎనభై ఐదు లక్షల మూడు వేల తొమ్మిది వందల తొంభై ఏడు రూపాయలు) ఆదాయం సమకూరినది.అట్టి ఆదాయము యూనియన్ బ్యాంక్,కె.ఎం.సి బ్రాంచినందు జమచేయనైనది.విదేశీ కరెన్సీ 200 యూ.ఎస్.ఏ డాలర్లు,260 కెనడా డాలర్లు,30 యూ.ఏ.ఈ దిరమ్స్,30 బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్ పౌండ్స్,300 సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఓమన్ కరెన్సీ,2 సింగపూర్ డాలర్లు లభించాయి.హుండీలో వెళ్ళినటువంటి మిశ్రమ బంగారం మరియు వెండి తిరిగి హుండీలో వేయనైనది.ఈ హుండీ కార్యక్రమానికి పర్యవేక్షకులుగా దేవాదాయ ధర్మాదాయ శాఖ వరంగల్ ఉపకమీషనర్ కార్యాలయ పర్యవేక్షకులు ఈ.గౌరీశంకర్,దేవాలయ ఈ.ఓ & ఏ.సి రామల సునీత,ప్రధానార్చకులు భద్రకాళి శేషు శ్రీ లక్ష్మి శ్రీనివాస సేవా ట్రస్ట్ అధ్యక్షులు జి. కృష్ణారెడ్డి,శ్రీ లక్ష్మి వెంకటేశ్వర సేవా సమితి అధ్యక్షులు జి.నవీన్ ఆధ్వర్యంలో సభ్యులు 200 మంది మరియు దేవాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**● జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిగే సోములు ● రామన్నపేట తహసీల్దార్ కార్యాలయం ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా వినతిపత్రం సమర్పణ**




**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 30:** భవన నిర్మాణ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ భవన నిర్మాణ కార్మిక సంఘం (సీఐటీయూ) ఆధ్వర్యంలో మంగళవారం రామన్నపేట తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం తమ ప్రధాన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిగే సోము మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమాన్ని దెబ్బతీసే విధానాలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధులను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు మళ్లించే జీవో నెం. 12ను వెంటనే రద్దు చేసి, సంక్షేమ బోర్డు ద్వారానే అన్ని సంక్షేమ పథకాలను ప్రభుత్వమే నేరుగా అమలు చేయాలని కోరారు. అలాగే సిఎస్సి సంస్థ ద్వారా నిర్వహిస్తున్న హెల్త్ టెస్టులను వెంటనే రద్దు చేసి, అర్హులైన ప్రతి భవన నిర్మాణ కార్మికుడికి ఉచితంగా హెల్త్ కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం సహజ మరణానికి అందిస్తున్న రూ. 2 లక్షల నష్టపరిహారాన్ని రూ. 5 లక్షలకు పెంచాలని, భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డులో పెండింగ్‌లో ఉన్న అన్ని క్లెయిమ్‌లకు వెంటనే నిధులు విడుదల చేసి, లబ్ధిదారులకు ఆలస్యం లేకుండా చెల్లింపులు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. భవన నిర్మాణ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని గౌరిగే సోములు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు వంగాల మారయ్య, బుడ్డ ప్రసాద్, నాయకులు, నాగరాజు, జి. లింగస్వామి,, బి. చెన్నయ్య, బి. మల్లయ్య, రవి, వి. రమేష్, బి. యాదగిరి, సిహెచ్ శ్రీకాంత్, నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# రూ.65 లక్షల వివాదం.. స్నేహితుడినే హత్య చేసిన ఇద్దరు అరెస్ట్

**బూర్గుల శివారులో మృతదేహం పడవేసి పరారైన నిందితులు స్వచ్ఛందంగా లొంగిపోవడం**

**డబ్బుల లావాదేవీలే హత్యకు కారణం.. కేసును ఛేదించిన షాద్‌నగర్ పోలీసులు**



**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 30:** డబ్బుల లావాదేవీల వివాదం ఓ వ్యక్తి దారుణ హత్యకు దారితీసింది. స్నేహితుడినే హత్య చేసి మృతదేహాన్ని బూర్గుల గ్రామ శివారులో పడవేసిన ఇద్దరు నిందితులను షాద్‌నగర్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను షాద్‌నగర్ డీసీపీ కార్యాలయంలో మంగళవారం వెల్లడించారు. పోలీసుల కథనం ప్రకారం, నాగర్‌కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలం మంగనూరు గ్రామానికి చెందిన మహమ్మద్ హసన్ (36) కమిషన్ ఏజెంట్‌గా పనిచేస్తూ, పానుగంటి అరవింద్, వీరకరి శివాజీలతో కలిసి వడ్లు, మొక్కజొన్న వ్యాపారం నిర్వహించేవాడు. వ్యాపార లావాదేవీల్లో హసన్ వద్ద నుంచి సుమారు రూ. 65 లక్షలు రావాల్సి ఉండగా, రైతులు డబ్బులు చెల్లించాలని నిందితులపై ఒత్తిడి తీసుకురావడంతో హసన్‌పై వారు తీవ్ర అసంతృప్తికి గురయ్యారు. దీంతో అతన్ని హత్య చేయాలని ముందుగానే కుట్ర పన్నినట్లు పోలీసులు తెలిపారు. ఈ నెల 22న ముగ్గురు కలిసి హైదరాబాద్‌కు వెళ్లి తిరుగు ప్రయాణంలో షాద్‌నగర్ సమీపంలో బీరు కొనుగోలు చేసి, బూర్గుల గ్రామ పరిధిలోని ట్రూ ల్యాండ్‌మార్క్9ఎక్స్ వెంచర్‌కు చేరుకున్నారు. అక్కడ డబ్బుల విషయమై వాగ్వాదం జరగగా, ముందుగా వేసుకున్న పథకం ప్రకారం శివాజీ హసన్‌ను గట్టిగా పట్టుకోగా, అరవింద్ బీరు సీసాతో తలపై బలంగా దాడి చేసి హత్య చేసినట్లు పోలీసులు వెల్లడించారు. హత్య అనంతరం మృతదేహాన్ని కారులో తీసుకెళ్లిన నిందితులు, కుటుంబ సభ్యులు ఫోన్‌లు చేస్తుండటంతో తిరిగి బూర్గుల వెంచర్‌కు వచ్చి వేపచెట్టు కింద మృతదేహాన్ని పడవేసి, మొక్కలతో కప్పి గుర్తుపట్టకుండా దాచిపెట్టారు. అనంతరం రక్తపు మరకలున్న బట్టలను గండిపేట సమీపంలో పారేసి, తిరుపతి, విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు ప్రాంతాలకు వెళ్లి తలదాచుకున్నట్లు దర్యాప్తులో తేలింది. మృతుడి సోదరుడు ఎం.డి. హాజీ ఫిర్యాదు మేరకు షాద్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో తొలుత మిస్సింగ్ కేసు నమోదు చేశారు. అనంతరం జూన్ 25న బూర్గుల శివారులో హసన్ మృతదేహం లభించడంతో కేసును హత్య కేసుగా (క్రైం నెం. 518/2026) మార్చి ప్రత్యేక బృందాలతో దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తు కొనసాగుతున్న క్రమంలో జూన్ 29న నిందితులు పానుగంటి అరవింద్, వీరకరి శివాజీలు స్వచ్ఛందంగా షాద్‌నగర్ పోలీస్ స్టేషన్‌కు వచ్చి లొంగిపోయారు. వారి వద్ద నుంచి టూ31ఖ4790 నంబర్ గల ఎక్స్‌ఎల్-6 కారు, మూడు సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వారిని అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరుపరచగా రిమాండ్‌కు తరలించారు. ఈ కేసును వేగంగా ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన షాద్‌నగర్ ఇన్‌స్పెక్టర్ కె. సీతారాం, ఎస్‌ఐలు ప్రణయ్, శివరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ రవీందర్, కానిస్టేబుళ్లు జాకీర్, కరుణాకర్, రాజు, సంతోష్‌లను డీసీపీ అభినందించారు. వారి సేవలకు తగిన రివార్డులు అందజేయనున్నట్లు తెలిపారు.

# ఆహ్వానం అందజేత



**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 30:**
తెలంగాణ ఉద్యమకారుల సంఘం రామన్నపేట మండల ప్రెసిడెంట్ ఎస్.కె చాంద్ కి ఆహ్వాన పత్రిక అందజేసిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ రామన్నపేట మండల అధ్యక్షులు కళ్లెం ఉపేందర్

# తాటిచెట్టుపై నుంచి జారిన ప్రాణం.. గీత కార్మికుడు శ్రీనివాస్ గౌడ్ మృతి

**ఆసుపత్రి ఖర్చుల కోసం లక్షల అప్పులు.. పెద్దదిక్కును కోల్పోయిన కుటుంబం**

**మృతుడికి కన్నీటి నివాళులర్పించిన 'గోపా' డివిజన్ అధ్యక్షుడు సమ్మయ్య గౌడ్, నేతలు**

**ఎక్స్‌గ్రేషియా వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వంపై డిమాండ్**

**కేసముద్రం మండలంలో వరుస ప్రమాదాలపై గౌడ సంఘాల ఆందోళన**







**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ జూన్ 30:** కేసముద్రం, తాటిచెట్టుపై నుంచి పడి తీవ్ర గాయాలపాలై, ఆసుపత్రిలో మృత్యువుతో పోరాడుతూ చివరకు ఓ గీత కార్మికుడు కన్నుమూసిన ఘటన కేసముద్రం మండలంలో తీవ్ర విషాదాన్ని నింపింది. కేసముద్రం విలేజ్ గ్రామానికి చెందిన గీత కార్మికుడు ఉట్కూరి శ్రీనివాస్ గౌడ్ ఇటీవల తాటిచెట్టుపై నుంచి కిందపడటంతో తీవ్రంగా గాయపడ్డారు. కుటుంబ సభ్యులు ఆయనను హనుమకొండలోని చక్రవర్తి ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించి, ప్రాణాలు కాపాడుకునేందుకు అనేక రోజుల పాటు పోరాడారు. ఇందుకోసం లక్షల రూపాయలు ఖర్చు చేసి, అప్పులపాలుయ్యారు. అయినప్పటికీ ఫలితం లేకపోవడంతో శ్రీనివాస్ గౌడ్ ఈరోజు చికిత్స పొందుతూ కన్నుమూశారు. కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న శ్రీనివాస్ మరణంతో భార్య, ఇద్దరు కుమారులు తీవ్ర మనోవేదనలో మునిగిపోయారు. **బాధిత కుటుంబానికి పరామర్శ..** శ్రీనివాస్ గౌడ్ మరణవార్త తెలిసిన వెంటనే గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్, మాజీ జడ్పీటీసీ శ్రీనాథ్ రెడ్డి, కౌన్సిలర్ వినయ్, వీరస్వామి తదితరులు హన్మకొండలోని ఆసుపత్రికి చేరుకున్నారు. శ్రీనివాస్ గౌడ్ భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధితులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కష్ట సమయంలో గోపా డివిజన్ సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, అంత్యక్రియల నిర్వహణకు కూడా సంఘం తరఫున అవసరమైన ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తున్నట్లు సమ్మయ్య గౌడ్ భరోసా ఇచ్చారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు, పిల్లల భవిష్యత్తుకు తమ సంఘం తోడుగా ఉంటుందని స్పష్టం చేశారు. **ఎక్స్‌గ్రేషియా తక్షణమే విడుదల చేయాలి..** కేసముద్రం మండలంలో ఇటీవల వరుసగా చోటుచేసుకుంటున్న గీత కార్మికుల ప్రమాదాలు గౌడ వృత్తిదారులను భయాందోళనలకు గురిచేస్తున్నాయని సమ్మయ్య గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. కల్వల గ్రామానికి చెందిన వేముల మల్లేశం గౌడ్ ఇటీవల మృతి చెందగా, ఇంటికన్నె గ్రామానికి చెందిన సార రాజు తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నారని గుర్తు చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మృతి చెందిన ఉట్కూరి శ్రీనివాస్ గౌడ్, వేముల మల్లేశం గౌడ్ కుటుంబాలకు ప్రకటించిన ఎక్స్‌గ్రేషియా నిధులను ఆలస్యం చేయకుండా తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న సార రాజుకు మెరుగైన వైద్యం అందించి, పూర్తి వైద్య ఖర్చులను ప్రభుత్వమే భరించాలన్నారు. ఇకపై ఏ గౌడ కుటుంబంలోనూ ఇటువంటి విషాదం జరగకుండా ప్రభుత్వం శాశ్వత రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.

# చేయూత కార్యక్రమం



**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 30:** రామన్నపేట మండలం నీర్నెముల గ్రామానికి చెందిన కన్నెబోయిన కృష్ణయ్య ఇటీవల రోడ్డు ప్రమాదం లో మరణించగా వారి కుటుంబానికి ధైర్యాన్ని ఇవ్వాలని వారి భార్య ఐనటువంటి కన్నెబోయిన పూజ తో రోజూ వారి పనులలో కలిసి పనిచేసే మిత్రురాళ్లు అందరూ కలిసి కృష్ణ కుటుంబానికి (పదివేలరూపాయలు ) 10000 ఆర్థిక సహాయం అందించడం జరిగింది.

# ఆర్థిక సహాయం



**తొలి అక్షరం/రామన్నపేట జూన్ జూన్ 30:** రామన్నపేట మండలం నీర్నంల గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కన్నబోయిన కృష్ణయ్య కుటుంబానికి మన హనుమాన్ యూత్ (రిజిస్ట్రేషన్ నం: 160/2013) తరఫున మనమంతా కలిసి ₹21,200 ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కష్టకాలంలో వారి కుటుంబానికి మనం ఇచ్చిన ఈ చిన్న సహాయం కొంతమేర ధైర్యం ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం. మన యూత్ సభ్యులందరూ చూపించిన సహకారం, మనసు చాలా గొప్పది అని తెలిపినారు.

# పనికి తగ్గ వేతనం, ఉద్యోగ భద్రత కల్పించాలి

**● టిపియుఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఖమ్మం జిల్లా ఇన్‌ఛార్జి మారేపల్లి వెంకట్ ● తెలంగాణ ప్రయివేట్ ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షుడిగా అప్పని శంకర్‌రావు**

**తొలి అక్షరం/ఖమ్మం జూన్ 30 :** పనికి తగ్గ వేతనం, ఉద్యోగ భద్రత కల్పించాలని తెలంగాణ ప్రయివేట్ ఉద్యోగ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఖమ్మం జిల్లా ఇన్‌ఛార్జి మారేపల్లి వెంకట్ అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రయివేట్ ఉద్యోగ సంఘం(టిపియుఎస్) జిల్లా అధ్యక్షుడిగా అప్పని శంకర్‌రావును నియమించినట్లు ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా ఇన్‌ఛార్జి మారేపల్లి వెంకట్ పేర్కొన్నారు. ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... శంకర్‌రావు నియామకం రాష్ట్ర అధ్యక్షులు గంధం రాములు సమక్షంలోజరిగినట్లు తెలిపారు. ప్రయివేట్ ఉద్యోగుల ఉద్యోగ భద్రత కోసం తమ సంఘం పో రాడుతుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అప్పని శంకర్‌రావు మా ట్లాడుతూ.. ప్రయివేట్ ఉద్యోగుల పని గంటలు తగ్గించాలని, అదనపు గంటలు పని చేస్తే దానికి తగిన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పనికి తగ్గ వేతనం ఇవ్వాలన్నారు. ఈఎస్ఐ, పిఎఫ్, మహిళా ఉద్యోగులకు రవాణా సౌకర్యాలు కల్పించాలన్నారు. ప్రయివేటు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తమ సంఘంకృషి చేస్తుందన్నారు. త్వరలోనే సంఘ సభ్యత్వాన్ని ప్రారంభించి పూర్తి స్థాయి కమిటీని ఎన్నుకోనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వి.కోటి, సెక్రటరీ రామకృష్ణ, వైస్ ప్రెసిడెంట్ రాజారత్నం, పట్టణ కార్యదర్శి షేక్ రాజిఖ్ తదితరులు పాల్గొన్నారు.




# ఇందారం కిషన్ రావు స్మారక పురస్కార ప్రదానోత్సవం

## - ఘనంగా నిర్వహించిన మీరా సంగీత మండలి





**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జూన్30:** మీరా సంగీత మండలి హనుమకొండ ఆధ్వర్యంలో అష్టావధాని,సాహితీవేత్త, హాస్యచతురుడు డా. ఇందారం కిషన్ రావు స్మారక పురస్కార ప్రదానోత్సవం అత్యంత వైభవంగా జరిగింది.జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన ఈ కార్యక్రమానికి సాహితీ,సంగీత, సాంస్కృతిక రంగాలకు చెందిన ప్రముఖులు, కళాభిమానులు, సాహితీప్రియులు పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేశారు.మీరా సంగీత మండలి అధ్యక్షులు పింగళి వెంకటేశ్వరరావు స్వాగతోపన్యాసంలో మాట్లాడుతూ...అష్టావధాని డా. ఇందారం కిషన్ రావు తెలుగు భాష, సాహిత్యం, సంస్కృతికి విశిష్ట సేవలందించిన మహనీయుడని కొనియాడారు.ఆయన సాహిత్య వారసత్వాన్ని భావితరాలకు అందించడం ప్రతి సాంస్కృతిక సంస్థ బాధ్యత అని పేర్కొన్నారు.కళ, సాహిత్యం,సంగీతం సమాజానికి స్ఫూర్తినిచ్చే శక్తులని, వాటి పరిరక్షణ, ప్రోత్సాహమే మీరా సంగీత మండలి ప్రధాన ధ్యేయమని తెలిపారు.డా.ఇందారం కిషన్ రావు స్మారక పురస్కారాన్ని ప్రతి సంవత్సరం ప్రతిభావంతులైన సాహితీవేత్తకు ప్రదానం చేయనున్నట్లు వెల్లడించారు. ఈ పురస్కారానికి సంబంధించిన నగదు బహుమతిని ప్రతి సంవత్సరం ఉదారంగా అందజేస్తున్న వనం లక్ష్మీనరసింహారావు సేవాభావాన్ని ప్రత్యేకంగా అభినందిస్తూ మండలి తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.అలాగే భవిష్యత్తులో సంగీతం, సాహిత్యంతో పాటు




క్రీడా స్ఫూర్తిని పెంపొందించే కార్యక్రమాలను కూడా మీరా సంగీత మండలి ఆధ్వర్యంలో ప్రవేశపెట్టే ఆలోచన ఉందని వెల్లడించారు.కేంద్ర సంగీత అకాడమీ పురస్కార గ్రహీత, ప్రముఖ నవలా రచయిత డా.అంపశయ్య నవీన్ ముఖ్య అతిథిగా పాల్గొని డా.ఇందారం కిషన్ రావు సాహిత్య సేవలను, తెలుగు భాషాభివృద్ధికి చేసిన కృషిని స్మరించుకున్నారు.వారి రచనలు, హాస్యచాతుర్యం, అవధాన ప్రతిభ తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు.విశిష్ట అతిథులుగా గిరిజా మనోహర్ రావు, వనం లక్ష్మీకాంత రావు,డా. ఎన్.వి.ఎన్.చారి, నరహరి వేణుగోపాల్ రెడ్డి లు పాల్గొని డా. ఇందారం కిషన్ రావు తో



తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ..ఆయన వ్యక్తిత్వం, సాహిత్య సంపద, సమయస్ఫూర్తి, హాస్యప్రతిభ గురించి హృద్యంగా ప్రసంగించారు.ఈ సందర్భంగా అష్టావధాని డా.ఇందారం కిషన్ రావు స్మారక పురస్కారాన్ని ప్రముఖ సాహితీవేత్త డా. దహగాం సాంబమూర్తి కి ఘనంగా ప్రదానం చేశారు. తెలుగు సాహిత్యానికి ఆయన అందించిన విశిష్ట సేవలను సభికులు ఘనంగా అభినందించారు. పురస్కార ప్రదానోత్సవం అనంతరం డా. ఇందారం కిషన్ రావు రచించిన లలిత గీతాలను వాణి, కుమారి శ్రీ ప్రియా, శ్రీచరిత లు మధురంగా ఆలపించి ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు.తబలపై ప్రకాశ్ సమర్థవంతమైన సహకారం సంగీత కార్యక్రమానికి మరింత శోభను చేకూర్చింది.సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా తాళై ప్రియా మ్యూజిక్ డాన్స్ అకాడమీ వ్యవస్థాపకురాలు శ్రీమతి సుష్మిత నాగేశ్వరరావు శిష్యురాలు, తొమ్మిదేళ్ల కుమారి చైత్ర అందించిన సాంప్రదాయ నృత్య ప్రదర్శన సభికులను విశేషంగా ఆకట్టుకుంది. ఆమె నాట్య భంగిమలు, భావవ్యక్తీకరణ, లయబద్ధతకు ప్రేక్షకులు కరతాళధ్వనులతో అభినందనలు తెలిపారు.సభలో ప్రసంగించిన వక్తలందరూ డా.ఇందారం కిషన్ రావు ని కేవలం అష్టావధానిగా మాత్రమే కాకుండా అందరినీ తన వాక్చాతుర్యంతో ఆకట్టుకునే గొప్ప వక్తగా, సమయస్ఫూర్తితో నవ్వులు పూయించే హాస్యప్రియుడిగా ఎక్కడ ఉన్నా ఆ వాతావరణాన్ని ఆనందభరితంగా మార్చగల అపూర్వ వ్యక్తిత్వంగా కొనియాడారు.ఆయన సాహిత్య వారసత్వాన్ని భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.మీరా సంగీత మండలి కార్యదర్శి గుమ్మడి జనార్ధన్ కార్యక్రమం విజయవంతం కావడానికి విశేషంగా సహకరించిన నాగనారాయణ, ఇందారం నాగేశ్వరరావు,లక్ష్మణచారి,రాజయ్య లతో పాటు ప్రత్యక్షంగా,పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకుల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ఇందారం శ్రీనివాస్ రావు హృద్యమైన వందన సమర్పణతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.ఈ కార్యక్రమం ద్వారా డా. ఇందారం కిషన్ రావు సాహిత్య, సాంస్కృతిక వారసత్వాన్ని మరోసారి స్మరించుకోవడంతో పాటు, కళాసాహిత్య పరిరక్షణ, సాంస్కృతిక వికాసం, భవిష్యత్తులో క్రీడా స్ఫూర్తి ప్రోత్సాహానికి కూడా మీరా సంగీత మండలి కట్టుబడి ఉందనే సందేశం స్పష్టంగా ప్రతిధ్వనించింది. సభకు హాజరైన ప్రతి ఒక్కరూ ఈ వేడుకను చిరస్మరణీయ అనుభూతిగా అభివర్ణించారు.

# మనం పౌరులమన్న దానికి గుర్తింపు ఏదీ..?

ఇప్పుడు పౌరసత్వానికి గుర్తింపు ఏంటన్న చర్చ జోరుగా సాగుతోంది. పాస్‌పోర్టు కాదన్నారు. ఆధార్ కూడా కాదన్నారు. ఓటరు ఐడి అంతకన్న కాదన్నారు. మరి ఏది మనలను భారతీయులు అని గుర్తించడానికి అన్నది.. దీనికి సమాధానం కనిపించడం లేదు. కాదన్నవారు చెప్పడం లేదు. సర్ ప్రక్రియ సాగుతున్న వేళ దీనిపై పెద్ద దుమారమే లేచింది. పాస్‌పోర్ట్ కూడా కాదన్నప్పుడు ఏది అన్న ప్రశ్న సహజంగానే వస్తోంది. అసలు మన దేశంలో పౌరసత్వాన్ని ఎలా గుర్తిస్తారు రాజ్యాంగం ఏం చెబుతోంది పాస్‌పోర్ట్ పౌరసత్వ ధృవీకరణ పత్రం కాకపోతే.. అసలైన గుర్తింపు ఏది ఎవరు భారతీయులో తేల్చేది ఎవరు వంటి సందేహాలు ఇప్పుడు సామాన్యుల మదిని తొలుస్తున్నాయి. విదేశీ వ్యవహారాల శాఖ ఏం చెప్పింది..మన దేశంలో చాలా మందికి పాస్‌పోర్ట్ ఉంటే అదే అసలైన పౌరసత్వ గుర్తింపు అని ఓ బలమైన నమ్మకం ఉంది. ఎవరైనా విదేశాలకు వెళ్లాలన్నా గుర్తింపు కార్డుగా చూపించాలన్నా అందరికీ ముందుగా గుర్తొచ్చేది పాస్‌పోర్టే. అయితే విదేశీ వ్యవహారాల శాఖ నుంచి వచ్చిన ఓ ప్రకటన ఇప్పుడు అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. పాస్‌పోర్ట్ కేవలం ప్రయాణ పత్రం మాత్రమేనని.. అది పౌరసత్వానికి నిదర్శనం కాదని ఇటీవల తేల్చి చెప్పింది. ఆధార్ కూడా కేవలం గుర్తింపు కార్డు మాత్రమేనని గతంలోనే తేల్చారు. ఇన్ని ప్రశ్నల మధ్య అసలు ఏంటన్నది కేంద్రమే తేల్చాల్సి ఉంది. కేంద్ర ప్రభుత్వంపైనే ఈ బాధ్యత ఉంది. పాస్‌పోర్ట్ సేవా దివస్ సందర్భంగా విదేశీ వ్యవహారాల శాఖ చేసిన ప్రకటన ఇప్పుడు దేశవ్యాప్తంగా పెద్ద చర్చకు దారితీసింది. భారతీయులకు పాస్‌పోర్ట్ కేవలం ఒక ట్రావెల్ డాక్యుమెంట్ మాత్రమేనని స్పష్టం చేసింది. ప్రభుత్వ అధికారుల పటిష్టమైన విచారణ తర్వాతే పౌరులకు దీన్ని జారీ చేస్తారు. భారత రిపబ్లిక్ పేరుతో జారీ అయ్యే ఈ పత్రం ప్రపంచవ్యాప్తంగా ఆమోదం పొందుతుంది. అయితే ఇది ఒక వ్యక్తిని భారతీయ పౌరుడిగా గుర్తించేందుకు చట్టబద్ధమైన నిదర్శనం ఎంతమాత్రం కాదు. మిగతా దేశాలతో పోలిస్తే భారత పౌరసత్వ నిర్ధారణలో ఒక పెద్ద సమస్య దాగి ఉంది. అమెరికా, బ్రిటన్ లాంటి దేశాల్లో పౌరులందరికీ ఒకే తరహా యూనివర్సల్ సిటిజన్ షిప్ సర్టిఫికెట్ ఉంటుంది. కానీ మన దేశంలో పౌరులందరికీ ఇచ్చే ఒకే ఒక్క పౌరసత్వ ధృవీకరణ పత్రం అంటూ ఏదీ లేదు. ఎక్కువ మంది భారతీయుల పౌరసత్వం పుట్టుక ఆధారంగానే వస్తుంది.



చాలామంది పాతతరం భారతీయులకు ఓటరు జాబితాలు, స్కూల్ సర్టిఫికెట్లు, భూమి రికార్డులే ప్రధాన ఆధారాలు. వీటన్నింటినీ క్రమబద్ధీకరించేందుకే ఎన్నార్సీ అమలును గతంలో ప్రతిపాదించారు. అసోంలో అమలు చేసిన ఎన్నార్సీలో సరైన డాక్యుమెంట్లు లేక దాదాపు 19 లక్షల మంది జాబితాలో చోటు కోల్పోయారు. అందుకే రాజ్యాంగం కల్పించిన పౌరసత్వ నిబంధనల పట్ల సరైన అవగాహన ఉండటం అత్యంత అవసరం. న్యాయపరమైన సవాళ్లు ఎదురైనప్పుడు.. కోర్టుల్లో పాస్‌పోర్ట్ చూపించి పౌరసత్వాన్ని నిరూపించుకోలేరు. భారత పౌరులు ఎవరనేది రాజ్యాంగంలోని ఆర్టికల్ 5 నుంచి 11 వరకు 1955 పౌరసత్వ చట్టం స్పష్టంగా నిర్వచించాయి. ఈ చట్టాల ప్రకారం ఏ ఒక్క పత్రం కూడా పౌరసత్వానికి పూర్తి స్థాయి ఆధారంగా పరిగణించదు. పౌరసత్వం అనేది పుట్టుక.. తల్లిదండ్రుల మూలాలు.. నివాసం ఆధారంగా వచ్చే ఒక చట్టపరమైన హోదా. మన దగ్గర ఉన్న రికార్డులు కేవలం ఆ వాస్తవాలను నిర్ధారించే సాక్ష్యాలుగా మాత్రమే పనిచేస్తాయి. ఉదాహరణకు ఆధార్, ఓటర్ ఐడీ, పాన్ కార్డ్ లాంటివి గుర్తింపు కార్డులు మాత్రమే కానీ అవే పౌరసత్వానికి తుది ఆధారాలు కావు. 1955 పౌరసత్వ చట్టం ప్రకారం పౌరసత్వాన్ని నాలుగు మార్గాల్లో పొందవచ్చు. మొదటిది పుట్టుకతో వచ్చే పౌరసత్వం. 1950 నుంచి 1987 మధ్య భారత్‌లో జన్మించిన వారందరూ సహజంగానే పౌరులు అవుతారు. ఆ తర్వాత 2003 వరకు జన్మించిన వారిలో తల్లిదండ్రుల్లో కనీసం ఒక్కరైనా భారతీయులై ఉండాలి. ఇక రెండో మార్గం వారసత్వం. విదేశాల్లో పుట్టిన పిల్లల తల్లిదండ్రుల్లో ఒకరు భారతీయులై ఉండి.. ఏడాదిలోపు కాన్సులేట్‌లో నమోదు చేసుకుంటే పౌరసత్వం లభిస్తుంది. మూడోది రిజిస్ట్రేషన్ ద్వారా.. నాలుగోది నిర్దిష్ట కాలం దేశంలో ఉండటం ద్వారా పొందే పౌరసత్వం. ఇది కనీసం 12 ఏళ్ల పాటు భారత్‌లో నివసించిన విదేశీయులకు ఇస్తారు. పాకిస్థాన్ సింగర్ అద్నాన్ సమీకి ఇలాగే భారత పౌరసత్వం లభించింది. పౌరులు కాని వారికి పాస్‌పోర్టు ఇవ్వకూడదనే నియమం కూడా ఏమీ లేదు. పాస్‌పోర్ట్ చట్టంలోని సెక్షన్ 20 ప్రకారం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక పరిస్థితుల్లో విదేశీయులకు కూడా ట్రావెల్ డాక్యుమెంట్లు జారీ చేయవచ్చు. దేశ ప్రయోజనాల దృష్ట్యా ఈ అధికారాన్ని కేంద్రం ఉపయోగిస్తుంది. రాజకీయ కారణాలతో ఏ దేశం లేని వాళ్లుగా మిగిలిపోయిన వారికి ఇలాంటి వెసులుబాటు ఇస్తారు. భారత్‌లో ఉంటున్న టిబెటన్ శరణార్థులకు, శ్రీలంక తమిళులకు వేరే దేశాలకు వెళ్లేందుకు ప్రత్యేక ప్రయాణ పత్రాలు జారీ చేస్తారు. ఇవన్నీ చూస్తే.. పాస్‌పోర్ట్ ఉంటే వారు పక్కా భారతీయులు అనుకోవడం పొరపాటే అవుతుంది. పౌరసత్వ వివాదాలపై దేశంలోని అత్యున్నత న్యాయస్థానాలు ఎన్నోసార్లు స్పష్టమైన తీర్పులు ఇచ్చాయి. సుప్రీంకోర్టు సహా పలు హైకోర్టులు పాస్‌పోర్టును ఒక గుర్తింపుగా మాత్రమే చూశాయి. ఓటరు నమోదు కోసం ఎన్నికల సంఘం పాస్‌పోర్ట్, జనన ధృవీకరణ పత్రాలను బలమైన సాక్ష్యాలుగా అంగీకరిస్తుంది. కానీ కోర్టులు మాత్రం పౌరసత్వ వివాదాల్లో వీటిని తుది ఆధారాలుగా అంగీకరించవు. పౌరసత్వాన్ని నిరూపించుకునే బాధ్యత పూర్తిగా సదరు వ్యక్తి పైనే ఉంటుందని కోర్టులు తేల్చి చెప్పాయి. దీంతో ఇప్పుడు పౌరసత్వ కార్డులు తీసుకోవాల్సిన అవసరం కూడ ఆ రావచ్చు. దీనికి కూడా కేంద్రం కసరత్తు చేస్తుందా అన్నది చూడాలి. ఆధార్‌ను పరిగణలోకి తీసుకోకుంటే సమగ్రమైన భారతీ యతకు సంబంధించిన కార్డు లేదా పత్రం అవసరం ఏర్పడింది.

# ఎన్టీఆర్, త్రివిక్రమ్ కాంబో..

## సుబ్రమణ్యస్వామిపై నాగవంశీ వ్యాఖ్యలపై దుమారం




యంగ్ టైగర్ ఎన్టీఆర్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో ప్రకటించిన సరికొత్త మైథలాజికల్ చిత్రం అప్పుడే సోషల్ మీడియాలో ఒక పెద్ద వివాదానికి కేంద్రబిందువుగా మారింది. సుబ్రహ్మణ్య స్వామి నేపథ్యంతో రాబోతున్న ఈ సినిమా అనౌన్స్‌మెంట్ పోస్టర్ భారీ అంచనాలను పెంచినప్పటికీ, నిర్మాత సూర్యదేవర నాగవంశీ సోషల్ మీడియాలో పెట్టిన ఒక క్యాప్షన్ తమిళ నెటిజన్లకు తీవ్ర ఆగ్రహం తెప్పించింది. మురుగన్‌ను ఉద్దేశించి ఆయన ఉత్తరాదిన జన్మించి, హృదయభూమిలో రూపుదిద్దుకుని, దక్షిణాదిన పూజలందుకుంటున్నాడు అని పోస్ట్ చేయడమే ఈ వివాదానికి ప్రధాన కారణమైంది. తమిళ సంస్కృతి, ప్రాచీన సంగం సాహిత్యం ప్రకారం మురుగన్‌ను తమిళుల దేవుడు అని పిలుస్తారు కాబట్టి, ఆయనను ఉత్తరాదిన జన్మించాడని అనడంపై తమిళ సినీ ప్రియులు తీవ్రంగా మండిపడుతున్నారు. అంతేకాకుండా, అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో తమిళానికి బదులు సంస్కృత శ్లోకాన్ని ఉపయోగించడంపై కూడా వారు అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఈ సినిమాను బాయ్‌కాట్ చేయాలంటూ ఎక్స్ లో ట్రోల్స్ చేస్తున్నారు. అయితే మరోవైపు, పురాణాల ప్రకారం శివపార్వతుల కుమారుడైన కార్తికేయుడు హిమాలయాల్లో జన్మించాడని, దేవుడిని ఒక ప్రాంతానికే పరిమితం చేయలేమని మరికొందరు నెటిజన్లు నాగవంశీ వ్యాఖ్యలను సమర్థిస్తున్నారు. ఈ సున్నితమైన భక్తిరస స్జబెక్ట్‌ను సాంస్కృతిక విలువలకు భంగం కలగకుండా ఎంతో జాగ్రత్తగా తెరకెక్కించాలని పలువురు మేకర్స్‌ను కోరుతుండగా, కేవలం ఒక్క పోస్టర్‌ను చూసి సినిమాను జడ్జ్ చేయవద్దని ఎన్టీఆర్ అభిమానులు మద్దతుగా నిలుస్తున్నారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్న ఈ ప్రతిష్టాత్మక చిత్ర వివాదంపై హారిక అండ్ హాసిని క్రియేషన్స్ టీమ్ ఇంకా ఎలాంటి అధికారిక వివరణ ఇవ్వనప్పటికీ, ఈ ప్రాజెక్ట్ చుట్టూ ఉన్న క్రేజ్ మరియు అంచనాలు మాత్రం దేశవ్యాప్తంగా రోజురోజుకూ రెట్టింపవుతున్నాయి.

# అజయ్ దేవగణ్ చౌహాన్ టీజర్


## చిత్రంలో సంభాషణలపై క్షత్రియుల అభ్యంతరం



బాలీవుడ్ నటుడు అజయ్ దేవ్‌గణ్ ప్రధాన పాత్రలో, దర్శకుడు నీరజ్ యాదవ్ తెరకెక్కిస్తున్న 'చౌహాన్' సినిమా టీజర్ విడుదలైన కొన్ని రోజుల్లోనే తీవ్ర వివాదంలో చిక్కుకుంది. ఈ సినిమాపై క్షత్రియ పరిషత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఒక బహిరంగ లేఖను విడుదల చేసింది. ముఖ్యంగా ఈ చిత్ర టీజర్‌లో అజయ్ దేవ్‌గణ్ పలికిన 'పఠానులకు చెప్పండి, చౌహాన్ వస్తున్నాడు' అనే వివాదాస్పద డైలాగ్ సోషల్ మీడియా వేదికగా పెను దుమారాన్ని రేపుతోంది. కాశ్మీర్ నేపథ్యంలో సాగే ఈ సినిమాలో పెల్లెట్ గన్‌ల వాడకంపై ఉన్న సంభాషణలు, మతపరమైన అంశాలు సమాజంలో విద్వేషాలను రెచ్చగొట్టేలా ఉన్నాయని నెటిజన్లతో పాటు నటి స్వరా భాస్కర్ వంటి పలువురు ప్రముఖులు సైతం ఇప్పటికే విమర్శలు గుప్పించారు. ఈ క్రమంలోనే తాజాగా క్షత్రియ పరిషత్ ఈ చిత్రంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఒక సుదీర్ఘ బహిరంగ లేఖను విడుదల చేయడం సినిమా పరిశ్రమలో మరియు రాజకీయ వర్గాలలో తీవ్ర సంచలనంగా మారింది. క్షత్రియ పరిషత్ తమ ప్రకటనలో ఈ చిత్రాన్ని తీవ్రంగా ఖండిస్తూ.. ప్రస్తుత సమాజంలో స్వార్థపూరిత రాజకీయ లబ్ది కోసం, ఓట్ల వేట కోసం చౌహాన్ వంశం పేరును మరియు రాజ్‌పుత్ సమాజ అస్తిత్వాన్ని వాడుకోవడానికి ప్రయత్నిస్తున్నారని మండిపడింది. రాజ్‌పుత్ చరిత్ర అనేది ఎన్నికల ప్రచారాలకు లేదా బాధ్యతారహితమైన మీడియా సంచలనాలకు వాడుకునే రాజకీయ వస్తువు కాదని వారు స్పష్టం చేశారు. చిత్ర నిర్మాతలు కేవలం వివాదాలు సృష్టించి లాభపడాలనే ఉద్దేశంతోనే ఇలాంటి సున్నితమైన అంశాలను తెరపైకి తెస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్‌పుత్ వారసత్వాన్ని వివాదాలకు ఎరగా వేయకూడదని డిమాండ్ చేశారు. అయితే ఈ మొత్తం వివాదంపై మరియు క్షత్రియ పరిషత్ లేఖపై చౌహాన్ చిత్ర యూనిట్ కానీ, హీరో అజయ్ దేవ్‌గణ్ కానీ ఇప్పటివరకు ఎలాంటి అధికారిక వివరణ ఇవ్వలేదు.

# అల్లరి నరేశ్..మళ్లీ కామెడీ ట్రాక్

## కొత్త మూవీ రంభ ఊర్వశి మేనక ఫస్ట్ లుక్ విడుదల




కామెడీ కింగ్ అల్లరి నరేష్ మంగళవారం తన పుట్టినరోజును జరుపుకున్నారు. అయితే ఈ ప్రత్యేకమైన సందర్భాన్ని పురస్కరించుకుని తన అభిమానులకు ఆయన ఒక అదిరిపోయే ట్రీట్ ఇచ్చారు. తన కెరీర్‌లో ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న 65వ సినిమా టైటిల్‌ను, ఫస్ట్ లుక్ పోస్టర్‌ను అధికారికంగా ప్రకటిస్తూనే, సినిమా విడుదల తేదీని కూడా మేకర్స్ ఖరారు చేశారు. ఈ చిత్రానికి 'రంభ ఊర్వశి మేనక' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఫిక్స్ చేశారు మేకర్స్. ఈ సరికొత్త సోషియో ఫాంటసీ కామెడీ ఎంటర్‌టైనర్‌ను సెప్టెంబర్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం స్పష్టం చేసింది. ఈ చిత్రానికి చంద్ర మోహన్ చింతడ దర్శకత్వం వహిస్తుండగా, హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా, నిమ్మకాయల ప్రసాద్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. టాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థ అన్నపూర్ణ స్టూడియోస్, హాస్య మూవీస్ కలయికలో వస్తున్న మొదటి ప్రాజెక్ట్ ఇదే కావడం విశేషం. 'యముడికి మొగుడు' సినిమా తర్వాత దాదాపు 14 ఏళ్ల సుదీర్ఘ విరామం అనంతరం అల్లరి నరేష్ మళ్లీ ఒక ఫాంటసీ జానర్ వైపు అడుగులు వేస్తుండటంతో ఈ సినిమాపై ఇండస్ట్రీలో భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్ విషయానికి వస్తే, ఇది నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటోంది. ఆకాశంలో మేఘాల మధ్య దేవలోకానికి వెళ్లే మెట్లపై అల్లరి నరేష్ ఎంతో స్టైలిష్‌గా కూర్చుని ఉండటం, ఆయన చేతిలో రంభ, ఊర్వశి, మేనకల పేర్లు రాసి ఉన్న ఒక పురాతన శాసనం పట్టుకుని ఉండటం పోస్టర్‌లో కనిపిస్తోంది. అలాగే ఆయన చుట్టూ మేఘాలలో అప్సరసలు విహరిస్తున్న దృశ్యం ఫాంటసీ ఎలిమెంట్స్‌ను అద్భుతంగా ఎలివేట్ చేస్తోంది. రంగురంగుల గ్రాఫిక్స్‌తో, వైవిధ్యమైన డిజైన్‌తో ఉన్న ఈ పోస్టర్ చూస్తుంటే.. ఇంద్రలోకానికి, భూలోకానికి మధ్య జరిగే ఒక మాయాజాలం, అందులో నుంచి పుట్టే కడుపుబ్బ నవ్వించే కామెడీ, ఊహించని ట్విస్టులతో ఈ సినిమా సాగనుందని స్పష్టమవుతోంది. ఈ భారీ విజువల్ కామెడీ డ్రామాలో వెన్నెల కిషోర్, నరేష్ వికె, శ్రీనివాస్ రెడ్డి, మురళీధర్ గౌడ్ వంటి నటీనటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి రామ్ రెడ్డి సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, చైతన్ భరద్వాజ్ సంగీతాన్ని సమకూరుస్తున్నారు. బ్రహ్మ కదలి ప్రొడక్షన్ డిజైనర్‌గా, ఛోటా కె ప్రసాద్ ఎడిటర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

# నాగబంధంలో అద్భుతమైన పాత్ర నాది

## నటి నభా నటేశ్ ఆసక్తిక విషయాలు వెల్లడి



నేను నటించిన ఓ అరుదైన సినిమా 'నాగబంధం'. ఇందులో పార్వతి అనే వేద విద్యార్థిని పాత్రలో నేను కనిపిస్తా. తన కుటుంబం కోసం, ప్రేమ కోసం ఎంతవరకైనా పోరాడే ఆ పాత్ర కథకు కీలకం. ప్రేక్షకుల్ని ఆశ్చర్యానికి గురిచేసే ఆ పాత్ర చుట్టూనే కథ తిరుగుతుంది. ఇలాంటి పాత్రలు మళ్లీ మళ్లీ చేయాలనుకున్నా వచ్చేవి కాదు. దర్శకుడు అభిషేక్ నామా ఈ కథ చెప్పిన తీరు, ఆయన విజన్ వినగానే నేను ఇందులో భాగం కావాలని నిర్ణయించుకున్నా. ఈ సినిమాని థియేటర్లలో చూసేందుకు ప్రేక్షకుల్లాగే నేనూ ఎంతో ఆత్రుతగా ఎదురు చూస్తున్నానని నటి నభా నటేశ్ అన్నారు. ప్రేక్షకులు చూసి ఆశ్చర్యపోయేలా, నటిగా నేనెంతో గర్వపడేలా చేసే పాత్రనే 'నాగబంధం'లో చేశానని కథానాయిక నభానటేశ్ తెలిపారు. 'ఇస్మార్ట్ శంకర్' చిత్రంతో మంచి విజయాన్ని అందుకున్న ఈమె అవకాశాల్ని సొంతం చేసుకుంటూ తెరపై మెరుస్తోంది. ఇటీవల 'నాగబంధం'లో ఓ కథానాయికగా నటించింది. విరాట్‌కర్ణ కథానాయకుడిగా... అభిషేక్ నామా దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం జులై 3న ప్రేక్షకుల ముందుకొస్తోంది. తాను పోషించిన పార్వతి పాత్ర కోసం సిద్ధం కావడానికి రోజూ రెండు గంటలు సమయం పట్టేది. ప్రతి కాస్ట్యూమ్ విషయంలో ఎంతో జాగ్రత్త తీసుకోవల్సి వచ్చేది. నమోరే... పాటతోపాటు మరో జానపద గీతం కూడా చేశా. ఈ రెండు పాటలు విజువల్‌గా చాలా ఘనంగా ఉంటాయి. ఐదువేల మంది డ్యాన్సర్లతో నమోరే.. పాటని తెరకెక్కించిన విధానం, తెరపైన ఆ పాట సాగే విధానం చూసి అందరూ ఆశ్చర్యపోతారు. అలాంటి పాటలో నటించడం ఓ నటిగా నాకూ చాలా కొత్త అనుభవం. ఈ సినిమా కోసం దాదాపు 10 సెట్స్ నిర్మించారు. అనంత పద్మనాభ స్వామి ఆలయ సెట్ నిజమైన ఆలయాన్ని తలపిస్తుంది. అక్కడ చిత్రీకరణ జరిగినన్ని రోజులూ మేమంతా నియమాలతో పనిచేశాం. పూర్తిగా శాకాహారమే తిన్నాం. రోజూ పూజ తర్వాతే అక్కడ చిత్రీకరణ మొదలయ్యేది. ఈ సినిమా నిర్మాణం, ప్రచారం నిర్మాతల అభిరుచికి అద్దం పడుతుందని నభా అన్నారు.

# టాక్సిక్ ఓ అద్భుతమైన అనుభం

## నటి హ్యూమా ఖురేషీ ఆసక్తికర వ్యాఖ్యలు



'కేజీఎఫ్' చిత్రాల విజయాల తర్వాత కథానాయకుడు యశ్ నుంచి రానున్న సినిమా 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్-అప్స్'. ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా ఈ చిత్రంపై నటి హ్యూమా ఖురేషీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇటీవల ఈ చిత్రానికి సంబంధించిన 9 నిమిషాల కట్‌ను వీక్షించిన ఆమె, సినిమా విజువల్ ట్రీట్‌గా ఉండనుందని స్పష్టం చేశారు. ఈ సినిమాలో యశ్‌తో కలిసి పనిచేసిన తర్వాత, నేను ఆయనకు అభిమానిని అయ్యాను. అంతకుముందు ఆయనొక పెద్ద స్టార్, ఆయనకు భారీ ఫాలోయింగ్ ఉంది అని మాత్రమే నేను అనుకునేదాన్ని. కానీ ఆయన పని చేసే విధానాన్ని, పనిపై ఆయనకున్న అంకితభావాన్ని కళ్లారా చూసి చాలా విషయాలు నేర్చుకున్నాను. ఈ సినిమా తర్వాత యశ్ అంతర్జాతీయ స్థాయిలో పేరు తెచ్చుకుంటారు. ఇటీవలే ఇందులో చిన్న సన్నివేశం చూశాను. నేను ఇప్పటి వరకూ అలాంటి విజువల్స్ ఏ సినిమాలోనూ చూడలేదు. ఆ సన్నివేశాలు అభిమానులకు కచ్చితంగా నచ్చుతాయని హ్యూమా అన్నారు. ఆగస్టు 26న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇందులో యశ్ రెండు భిన్నమైన లుక్స్‌లో కనిపించనున్నారు. పీరియాడిక్ గ్యాంగ్‌స్టర్ డ్రామాగా ముస్తాబైన ఈ సినిమాని గీతూ మోహన్‌దాస్ తెరకెక్కించారు. కియార, నయనతార, రుక్మిణీ వసంత్, హ్యూమా ఖురేషీ, తారా సుతారియా తదితరులు కీలక పాత్రలు పోషించారు.

------

# సమంత ప్రెగ్నెంట్ అని తెలిసాక జాగ్రత్త పడ్డాం

## మా ఇంటి బంగారం షూటింగ్‌పై నందినిరెడ్డి వెల్లడి



అగ్ర కథానాయిక సమంత తల్లి కానున్న విషయం తెలిసాక..మా ఇంటి బంగారం' షూట్‌లో ఆమె కోసం చాలా జాగ్రత్తలు తీసుకున్నామని దర్శకురాలు నందినిరెడ్డి తాజాగా ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు.

ఈ సినిమా షూటింగ్ సమయంలో సమంత ఈ గుడ్‌న్యూస్ తనకు చెప్పారని.. ఎవరికీ చెప్పొద్దన్నారని

9 గంటలకు షూట్ ప్రారంభమవుతుందంటే సమంత కచ్చితంగా ఆ సమయానికి సెట్‌లో ఉంటారు. ఈ చిత్రంలో తస్సాదియా సాంగ్ షూటింగ్ అప్పుడు సమంతకు జ్వరం వచ్చిందని 11.30కు వస్తారని అన్నారు. నాకేమో టెన్షన్.. మొదట ఈ పాట 4 రోజులు చేయాలని అనుకున్నాం. షెడ్యూల్ కారణంగా రెండు రోజులకు కుదించాల్సి వచ్చింది. ఒకవైపు సామ్ హెల్త్ బాలేదు.. ఎలా పూర్తవుతుందా అని టెన్షన్ పడ్డాను. చెప్పినట్లే 11.30కు వచ్చి షూట్ కంప్లీట్ కాగానే వెళ్లిపోయింది. మళ్లీ రెండోరోజు రాగానే జ్వరం తగ్గిందా.. ఎందుకు అలా తరచూ వస్తోంది అని అడిగాను. 'జ్వరం కాదు.. నేను ప్రెగ్నెంట్‌ని. ఈ విషయం ఎవరికీ చెప్పకు' అని సమంత చెప్పింది. నాకు చాలా ఆనందం వేసిందని నందినిరెడ్డి అన్నారు. సమంత నాకు ఆ మాట చెప్పగానే డ్యాన్స్ మాస్టర్ దగ్గరకు వెళ్లి ఆమెకు ఆరోగ్యం బాలేదు. తనతో ఎక్కువ రిహార్సల్స్ చేయించొద్దు అని చెప్పాను. చిన్నచిన్న స్టెప్స్‌తో కంటిన్యూ చేద్దామని చెప్పా. సమంత మార్నింగ్ సిక్‌నెస్‌తోనే ఆ పాట పూర్తి చేసింది. కార్ యాక్సిడెంట్ సీన్, ఛేజింగ్ సన్నివేశం కూడా తర్వాత షూట్ చేసినవే. చాలా జాగ్రత్తలు తీసుకున్నాం. 3.30 తర్వాత నీడలో షూట్ చేశాం. ఆమె ఎక్కువ ఒత్తిడికి గురికాకుండా చూసుకున్నాం అని నందినిరెడ్డి చెప్పారు. సమంతను బెస్ట్‌గా చూపించాలనే ఏకైక ఉద్దేశంతోనే ఈ చిత్ర బృందమంతా వర్క్ చేసినట్లు తెలిపారు.